**విలేఖరులు కావలెను**

ప్రత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136

RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

3rd ANNIVERSARY CELEBRATIONS

సంపుటి: 03 సంచిక : 08 గురువారం, 1 ఆగస్టు, 2024 RNI NO: APTEL16151 పేజీలు : 8 వెల: రూ.2



# ఇక్కడ ముంచి.. అక్కడ తేలింద్రు

**నీ వెనకాల ఉండే ఆ అక్కల మాటలు వింటే జూబ్లీబస్టాండ్‌లో కూర్చోవాల్సిందే**

**సబిత, సునీత తదితరులను ఉద్దేశించి సీఎం రేవంత్ వ్యాఖ్యలు**

**ద్రవ్య వినిమయ బిల్లుపై కేటీఆర్ ప్రసంగానికి బదులిచ్చిన సీఎం**

**రేవంత్ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ సభ్యుల అభ్యంతరం.. సభలో గందరగోళం**

**అరుపుల మధ్యే సీఎం ప్రసంగం**

హైదరాబాద్: 'మేము కలిసి వస్తాం. ప్రభుత్వానికి సహకరిస్తాం అని కేటీఆర్ పదే పదే చెప్తున్నారు. మీరు కలిసి వస్తారా?! అన్నం ఉడికిందా లేదా? అన్నది ఒక్క మెతుకు పట్టి చూస్తే తెలుస్తుంది. ప్రతిపక్ష నాయకుడు (కేసీఆర్) సభకే రారు. వీరు కలిసి వస్తా అంటే నమ్మేది ఎవరు? నేను అందుకే వారికి (కేటీఆర్) సూచన చేస్తున్నా. నీ వెనకాల ఉండే అక్కలు ఇక్కడ (కాంగ్రెస్‌లో) ఉండి చెప్పి చెప్పి, ఇక్కడ ముంచి అక్కడ (బీఆర్ఎస్)తేలింద్రు.. ఆ అక్కల మాటలు విన్నడు అనుకో, జూబ్లీ బస్టాండ్‌లో కూర్చోవాల్సి వస్తది..' అని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. శాసనసభలో బుధవారం ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ సందర్భంగా బీఆర్ఎస్ సభ్యుడు కేటీఆర్ మాట్లా డారు. ఆయన ప్రసంగం ముగించగానే ఆయన వెనకాల ఉన్న బీఆర్ఎస్ సభ్యులు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి తదితరులు గట్టిగా బల్లలు చరుస్తూ మద్దతు పలికారు. ఈ నేపథ్యంలోనే సీఎం మాట్లాడుతూ.. 'వెనకాల ఉండే అక్కలు..' అనే వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. వారి అరుపులు, నినాదాలు, కాంగ్రెస్ సభ్యుల ప్రతి నినాదాలతో గందరగోళం మధ్యే రేవంత్ తన ప్రసంగాన్ని కొనసాగించారు.

**అండగా నిలబడతానని చెప్పి మోసం చేశారు: రేవంత్**

'ప్రజాజీవితంలో ఉన్నప్పుడు వ్యక్తిగత, ప్రజాజీవితానికి సంబంధించిన చర్చ ఉంటుంది. నాకు, సబితక్కకి మధ్య జరిగిన వ్యక్తిగత చర్చను ఆమె సభలో చెప్పారు. కాబట్టి దానికి కొనసాగింపుగా జరిగిన కొన్ని చర్చలను నేను సభలోనే చెప్పాల్సిన అసవరముంది. కాంగ్రెస్ పార్టీలోకి నన్ను సబిత ఆహ్వానించడం, పెద్ద లీడర్ అవుతావని చెప్పడం వాస్తవమే. నేను ఆమె మాటను విశ్వసించి, సొంత అక్కగా భావించి, కుటుంబ సంబంధాలు, ఇతర రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఆనాడు కాంగ్రెస్‌లో చేరా. 2019లో కాంగ్రెస్ పార్టీ నన్ను పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేయమంది. అప్పుడు సబితక్క నన్ను పిలిచి మల్కాజిగిరి నుంచి పోటీ చెయ్యి.. ఎన్నికల్లో అండగా నిలబడతానని మాట ఇచ్చారు. కానీ నన్ను పార్టీ ఎంపీ అభ్యర్థిగా ప్రకటించిన మరుక్షణమే ఆమె టీఆర్ఎస్‌లో చేరారు. కేసీఆర్ మాయమాటలను నమ్మి అధికారం కోసం కాంగ్రెస్‌ను వదిలి టీఆర్ఎస్ పార్టీలో చేరి మంత్రి పదవి పొంది తమ్ముడిని మోసం చేశారు. (ఇది నిజమా? కాదా? అని సబితారెడ్డినుద్దేశించి ప్రశ్నించారు) కాబట్టే ఆమెను నమ్మవద్దని కేటీఆర్‌కు సూచించా. బీఆర్ఎస్‌లో చేరి మంత్రి పదవులు పొంది ఈ రోజు వచ్చి మాకు నీతులు చెబితే మేము ఏమైనా అమాయకులమా?..' అంటూ సీఎం ప్రశ్నించారు. 'మైనారిటీలకు మంత్రి పదవి ఇవ్వలేదని కేటీఆర్ మొసలి కన్నీళ్లు కారుస్తున్నారు. 2014-19 మధ్యకాలంలో ఒక్క మహిళా మంత్రి లేకుండా ప్రభుత్వాన్ని నడిపించారు. ప్రభుత్వానికి సహకరించేది ఉంటే ప్రతిపక్ష నాయకుడిని సభలో కూర్చోమని చెప్పండి..' అని రేవంత్ అన్నారు. తాను కొత్త గవర్నర్‌కు ఆహ్వానం పలకడానికి విమానాశ్రయానికి వెళ్తున్నానని, తిరిగి వచ్చిన తర్వాత అందరికీ సమాధానమిస్తానని చెప్పారు. ముఖ్యమంత్రి సభ నుంచి వెళుతుండగా బీఆర్ఎస్ సభ్యులు 'షేమ్ ..షేమ్' అంటూ నినాదాలు చేశారు. దీనికి ముందు

(మిగతా 2వ పేజీలో)



# గవర్నర్‌గా జిష్ణుదేవ్ వర్మ ప్రమాణస్వీకారం

**ప్రమాణం చేయించిన హైకోర్టు సీజే జస్టిస్ అలోక్ అరాధే**

**పాల్గొన్న సీఎం రేవంత్, మండలి చైర్మన్, మంత్రులు**

**తెలంగాణ ప్రజలకు సేవ చేయడం నా అదృష్టం: గవర్నర్**

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర కొత్త గవర్నర్‌గా జిష్ణుదేవ్ వర్మ బుధవారం సాయంత్రం 5 గంటలకు రాజ్‌భవన్‌లో ప్రమాణస్వీకారం చేశారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే ఆయనతో ప్రమాణం చేయించారు. రాష్ట్ర నాలుగో గవర్నర్‌గా ఆయన బాధ్యతలు చేపట్టారు. ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఇతర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సీఎస్ శాంతికుమారి ఈ కార్యక్రమంలో పాల్గొని కొత్త గవర్నర్‌కు అభినందనలు తెలిపారు. జిష్ణుదేవ్ వర్మ 2018%-%23 మధ్యకాలంలో త్రిపుర ఉప ముఖ్యమంత్రిగా పనిచేశారు.

**ప్రజలకు కొత్త గవర్నర్ సందేశం**

విభిన్న సంస్కృతులు, సుసంపన్నమైన వారసత్వం, ప్రకృతి అందాలకు ప్రసిద్ధి చెందిన తెలంగాణ ప్రజలకు సేవ చేయడం తనకు దక్కిన అదృష్టమని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పేర్కొన్నారు. ఈ అవకాశం ఇచ్చిన రాష్ట్రపతి, ప్రధానికి కృతజ్ఞతలు తెలియజేశారు. గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా రాష్ట్ర ప్రజలకు ఆయన సందేశాన్ని విడుదల చేశారు. సమృద్ధిగా సహజ వనరులు,

(మిగతా 2వ పేజీలో)

# ఎటు చూసినా వినాశనమే

**బురద, శిథిలాల నుంచి బయటపడుతున్న మృతదేహాలు**

**కొనసాగుతున్న అన్వేషణ, సహాయక చర్యలు**

**167 దాటిన మరణాలు.. 191 మంది జాడ గల్లంతు**



వయనాడ్/తిరువనంతపురం: ప్రకృతి ప్రకోపానికి గురై శవాల దిబ్బగా మారిన కేరళలోని వయనాడ్ జిల్లా మారుమూల కుగ్రామాల వద్ద అన్వేషణ, సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగు తున్నాయి. మంగళవారం తెల్లవారుజామున కుంభవృష్టి వర్షాలతో నానిన కొండచరియలు పడటంతో బురదలో కూరుకుపోయిన ఇళ్ల శిథిలాల కింద పెద్ద సంఖ్యలో మృతదేహాలను ఆర్మీ, సహాయక బృందాలు వెలికితీశాయి. దీంతో మరణాల సంఖ్య 167కి పెరిగింది. 191 మంది జాడ తెలియాల్సి ఉంది. 219 మంది గాయపడ్డారు. ఛిద్రమైన చాలా మృతదేహాలను గుర్తించాల్సి ఉంది. వందలాది మందిని సమీప పట్టణాల ఆస్పత్రుల్లో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. ముండక్కై, చూరల్మల, అత్తమల, నూల్పుజ గ్రామస్థుల మరణాలతో వారి బంధువుల, ఆక్రందనలు, తమ వారి జాడ కోసం కుటుంబసభ్యుల వెతుకులాటతో ఆ ప్రాంతాల్లో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. శిథిలాల కింద బ్రతికుంటే బాగుణ్ణు అని ఆశ, ఏ చెడువార్త వినాల్సి వస్తుందోనన్న భయాలతో వందలాది మంది ఆత్మీయులు, మిత్రుల రాకతో ఆ ప్రాంతాల్లో విషాధం

(మిగతా 2వ పేజీలో)



# రేవంత్ అన్‌ఫిట్ సీఎం

**అకారణంగా, అసభ్యంగా, హీనంగా మహిళలను సభలో అవమానించారు**

**మహిళా నేతలను ఏ ముఖం పెట్టుకొని వచ్చారంటారా? భట్టీ.. ఎంత ధైర్యం?**

హైదరాబాద్, జూలై 31 : 'అకారణంగా, అసభ్యంగా, హీనాతిహీనమైనరీతిలో మహిళలను అవమానించిన రేవంత్‌రెడ్డి.. అన్‌ఫిట్ ముఖ్యమం త్రి! ఆ పదవికి తగడు' అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. 'ఈ అక్కలను నమ్ముకుంటే పార్టీని ముంచారు.. నన్ను ముంచారు.. రేపు నిన్ను కూడా నట్టేట ముంచుతరు.. ఇగ జూ బ్లీ బస్టాండ్‌లో కూసున్నట్టే' అంటూ రేవం త్‌రెడ్డి మాట్లాడడం హేయం, దారుణమని ఆగ్ర హం వ్యక్తం చేశారు. 'ఇది ఒక ముఖ్యమంత్రి స్థాయికి తగని మాట, ఇది ఒక్క సబితక్కకో, సునితక్కకో, లక్ష్మక్కకో జరిగిన అవమానం కాదు.. యావత్ తెలంగాణ ఆడబిడ్డలకు జరిగి న అవమానం! తక్షణమే రాష్ట్ర మహిళలకు రేవం త్‌రెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలి' అని డిమాండ్ చేశారు. కేటీఆర్ బుధవారం బీఆర్ ఎస్ ఎమ్మెల్యేలతో కలిసి అసెంబ్లీ మీ డియా పాయింట్ వద్ద మాట్లాడారు. 'ఎందుకు నోరు పారేసుకున్నడో తెలియదు.. కండకావరంతో మాట్లాడిన రేవంత్‌రెడ్డికి ఆడబిడ్డల ఉసురు తాకుతది' అంటూ ఫైర్ అయ్యారు. సబితక్క, సునితక్క, లక్ష్మక్క స్వశక్తితో ఎదిగారని, రేవంత్ లాగా జిమ్మిక్కులతో పదవిలోకి రాలేదని, వీళ్లంతా ప్రజల్లో తిరిగి మూడు నాలుగుసార్లు గెలిచి వ చ్చారని, సబితక్క 5సార్లు గెలిచిన విషయాన్ని గుర్తుంచుకొని మాట్లాడాలని సూచించారు. మహిళలను పట్టుకొని

(మిగతా 2వ పేజీలో)

# వెనక్కి వచ్చేయండి!

**వైసీపీ వేధింపులతో వెనక్కి వెళ్లిన పారిశ్రామికవేత్తలతో చర్చలకు నిర్ణయం**

**వారికి భరోసా కల్పించే దిశగా చర్యలు**

**ఏడాదికి లక్ష కోట్ల పెట్టుబడులు..1.36 లక్షల ఉద్యోగాలు**

**ఇదే లక్ష్యంతో పారిశ్రామిక ప్రగతికి ప్రత్యేక ప్రణాళిక**

**పరిశ్రమలపై సమీక్షలో సీఎం కీలక నిర్ణయాలు**

**పెండింగ్ ప్రోత్సాహకాల చెల్లింపుపై సానుకూలత**

**మల్లవల్లి భూముల ధరలు తగ్గింపునకు ఆదేశాలు**



# వెనక్కి వచ్చేయండి!

## వైసీపీ వేధింపులతో వెనక్కి వెళ్లిన పారిశ్రామికవేత్తలతో చర్చలకు నిర్ణయం

**వారికి భరోసా కల్పించే దిశగా చర్యలు**

**ఏడాదికి లక్ష కోట్ల పెట్టుబడులు..1.36 లక్షల ఉద్యోగాలు**

**ఇదే లక్ష్యంతో పారిశ్రామిక ప్రగతికి ప్రత్యేక ప్రణాళిక**

**పరిశ్రమలపై సమీక్షలో సీఎం కీలక నిర్ణయాలు**

**పెండింగ్ ప్రోత్సాహకాల చెల్లింపుపై సానుకూలత**

**మల్లవల్లి భూముల ధరలు తగ్గింపునకు ఆదేశాలు**



అమరావతి, జూలై 31 : ఐదేళ్లు సాగిన ఆర్థిక అరాచకానికి బలైన పారిశ్రామిక రంగాన్ని తిరిగి గాడిలో పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కుంటుపడిన పారిశ్రామికాభివృద్ధిని మళ్లీ పరుగులు పెట్టించేందుకు ప్రత్యేక ప్రణాళికలతో సిద్ధమైంది. 2014-19 మధ్య కాలంలో అధికారంలో ఉన్న టీడీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రానికి వచ్చిన పారిశ్రామికవేత్తలను గత వైసీపీ ప్రభుత్వం రాజకీయ వేధింపులకు గురిచేసి తరిమివేసింది. రాష్ట్రంలో బిజినెస్ ఫ్రెండ్లీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినందున పారిశ్రామికవేత్తలు భయపడాల్సిన పనిలేదనే భరోసా కల్పించాలని నిర్ణయించింది. ఐదేళ్లు కుంటుబడిన పరిశ్రమలను పరుగులు తీయించేందుకు ఐదు పారిశ్రామిక పాలసీలను తీసుకురావాలని కూడా నిశ్చయించింది. పరిశ్రమలశాఖ అధికారులతో సీఎం చంద్రబాబు బుధవారం రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన సమీక్షలో ఇలా కీలక నిర్ణయాలెన్నో తీసుకున్నారు. ఐదు పాలసీలనూ వచ్చే వంద రోజుల్లోనే రూపొందించాలని ఆదేశించారు. తద్వారా పారిశ్రామికవేత్తలు రాష్ట్రంలో పెద్దఎత్తున పెట్టుబడు లు పెట్టేందుకు అనువైన వాతావరణాన్ని కల్పించాలని సూచించారు. గత పదేళ్లలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు చేసుకున్న ఒప్పందాలు, వాటి అమలు, ప్రస్తుత పరిస్థితులపై చర్చించారు. రాష్ట్రాన్ని గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ ఎనర్జీ హబ్‌గా తయారు చేయాలనే లక్ష్యంతో పారిశామ్రిక పాలసీలను రూపొందించాలని సూచించారు. రాష్ట్రం విడిచి వెళ్లిపోయిన పారిశ్రామిక సంస్థలను తిరిగి రప్పించేందుకు గట్టిగా ప్రయత్నించాలన్నారు. కృష్ణపట్నం, నక్కపల్లి, ఓర్వకల్లు, కొప్పర్తి ఇండస్ట్రియల్ నోడ్స్ అభివృద్ధి పనులపై చర్చించారు. నక్కపల్లిలో రూ.11,542 కోట్లతో ఏర్పాటు చేసే బల్క్ డ్రగ్ పార్క్, రూ. 60వేల కోట్లతో ఏర్పాటయ్యే ఎన్‌టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ హబ్, భవిష్యత్తులో రాష్ట్రంలో రూ.75వేల కోట్లతో ఆయిల్ రిఫైనరీ యూనిట్ ఏర్పాటు కోసం ప్రస్తుతం చర్చలు జరుపుతున్న బీపీసీఎల్ ప్రాజెక్టులపై సీఎం సమీక్షించారు.

**ప్రగతి సాధన దిశగా...**

రాష్ట్రంలో ప్రస్తుతం 4 పారిశ్రామిక క్లస్టర్లు ఉన్నాయని, మరో నాలుగు క్లస్టర్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధంచేసి.. కేంద్ర అనుమతులు పొందేందుకు త్వరగా ప్రక్రియను ప్రారంభించాలని సీఎం ఆదేశించారు. కొత్త క్లస్టర్లలో ఎలక్ట్రానిక్స్, ఫార్మా, ఫుడ్‌ప్రాసెసింగ్, హార్డ్‌వేర్ సంస్థల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. 2014-19 మధ్య కాలంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో రూ.16 లక్షల కోట్ల పెట్టుబడులపై ఒప్పందాలు చేసుకోగా.. వైసీపీ ప్రభుత్వం అనుసరించిన అస్తవ్యస్త, కక్షపూరిత విధానాల వల్ల పారిశ్రామికవేత్తలు వెనక్కి వెళ్లిపోయారని, పరిశ్రమల కోసం కేటాయించిన భూములను కొన్ని కంపెనీలు ఇతర అవసరాల కు ఉపయోగించుకోవడంతో దుర్వినియోగమయ్యాయని అధికారులు తెలిపారు. గత ప్రభుత్వం వేధింపులతో భూ కేటాయింపులు చేసిన తర్వాత కూడా అనేక కంపెనీలు తిరిగి వెళ్లిపోయాయని వివరించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో పరిశ్రమల కోసం సేకరించిన భూముల్లో 1,382 ఎకరాలను ఇళ్ల పట్టాల కోసమంటూ తీసుకున్నారని తెలిపారు.

**సడలిన నమ్మకాన్ని తిరిగి సాధిస్తాం..**

గత టీడీపీ ప్రభుత్వ హయాంలో పరిశ్రమలకు 66 శాతం ప్రోత్సాహకాలు చెల్లించగా.. వైసీపీ ప్రభుత్వం 34శాతమే చెల్లించిందని అధికారులు తెలిపారు. దీనిపై సీఎం స్పందిస్తూ.. పారిశ్రామిక ప్రోత్సాహకాలు ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తామని, తద్వారా పెట్టుబడులకు ఆస్కారం ఏర్పడుతుందన్నారు. 2014-19 కాలంలో 64 ఇండస్ట్రియల్ పార్కుల ద్వారా 14,125 ఎకరాలు అందుబాటులోకి తెస్తే.. 2019-24 మధ్య కేవలం 31పార్కులు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. ఇలాంటి పరిణామాల వల్లే పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు నమ్మకం కోల్పోయారని పేర్కొన్నారు. గతంలో ఒప్పందాలు కుదుర్చుకుని.. తర్వాత వైసీపీ ప్రభుత్వ వేధింపులతో వెనక్కి వెళ్లిపోయిన పారిశ్రామికవేత్తలతో మళ్లీ సంప్రదింపులు జరపాలని, అవసరమైతే తాను కూడా వారితో మాట్లాడతానని చెప్పారు. పనులు ప్రారంభించిన ప్రాజెక్టులను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఏడాదిలో రూ.లక్ష కోట్ల పెట్టుబడులకు సంబంధించిన ప్రాజెక్టులు పూర్తిచేసి 1,36,260 మందికి ఉపాధి కల్పించాలని చెప్పారు. ఉమ్మడి కృష్ణాజిల్లా మల్లవల్లి పారిశ్రామికవాడను వైసీపీ ప్రభుత్వం వివాదాల్లోకి నెట్టేసి.. నిర్వీర్యం చేసిందని, అక్కడ భూముల ధరలు తగ్గించి.. పెట్టుబడులకు ఊతమివ్వాలని సీఎం ఆదేశించారు.

**బాబు బ్రాండ్‌తోనే పెట్టుబడులు**

సీఎం చంద్రబాబే రాష్ట్రానికి పెద్దబ్రాండ్ అని, ఆయనపై నమ్మకంతో పెత్తఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకొస్తున్నారని పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ తెలిపారు. బుధవారం సాయంత్రం సచివాలయం నాలుగో బ్లాక్‌లోని పబ్లిసిటీ సెల్‌లో మంత్రి విలేకరుల సమావేశం నిర్వహించారు. గత వైసీపీ ప్రభుత్వానికి రాజకీయ అజెండా తప్ప.. రాష్ట్రాభివృద్ధికి దోహదపడే నిర్దిష్ట పారిశ్రామిక విధానమే లేదని విమర్శించారు. "పారిశ్రామికవేత్తలకు ఇష్టముంటే వస్తారు. లేదంటే లేదు.. రెడ్‌కార్పెట్ వేసి స్వాగతించాల్సిన అవసరం లేదు" అనేదే గత పాలకుల విధానమని ఎద్దేవా చేశారు. అందుకే గత ఐదేళ్లలో రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి అనేదే లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. గత పదేళ్లలో రూ.11లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి రాగా.. వాటిలో దాదాపు రూ.7లక్షల కోట్లకు సంబంధించిన ప్రాజెక్టులు 2014-19 మ?ధ్యకాలంలో టీడీపీ ప్రభుత్వ హయాంలోనే ప్రారంభమయ్యాయని తెలిపారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎన్ని ప్రాజెక్టులు గ్రౌండ్ అయ్యాయో దేవునికే తెలియాలని చెప్పారు.. ఎవరైనా పరిశ్రమ పెట్టడానికి వస్తే వైసీపీ నాయకులు వాటాలు అడిగేవారని, ఇవ్వకపోతే రకరకాలుగా వేధింపులకు గురిచేయడంతో అనేక కంపెనీలు తిరిగి వెళ్లిపోయాయని వివరించారు. రాష్ట్రానికి పారిశ్రామిక పెట్టుబడులను ఆకర్షించేందుకు 5 కొత్త పాలసీలు రూపొందించాలని సీఎం ఆదేశించారని, వాటికి సంబంధించిన డ్రాఫ్టులను 15 రోజుల్లో రూపొందిస్తామని తెలిపారు.

# ఇక్కడ ముంచి.. అక్కడ తేలిండ్రు

బీఆర్ఎస్ సభ్యుల నిరసనల నేపథ్యంలో స్పీకర్ అవకాశం ఇవ్వడంతో సబిత గద్గద స్వరంతో మాట్లాడారు.

**ఏం మోసం చేశాం: సబితా ఇంద్రారెడ్డి**

'రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరినప్పుడు నేను అక్కగా ఆశీర్వదించా. నువ్వు చాలా ఎదుగుతావు.. ఈ రాష్ట్రానికి సీఎం అవుతావు..అంటూ పార్టీలోకి ఆహ్వానించా. సీఎం గుండెల మీద చెయ్యి వేసుకుని ఇది నిజమా? కాదా? చెప్పాలి. ఈ రోజు నాపై ఎందుకు కక్ష తీర్చుకుంటున్నాడో అర్థం కావడం లేదు. ప్రతిసారీ అసెంబ్లీలో ఒక ఆడబిడ్డకు బాధ అవుతుంటే వినే స్థితిలో లేరా? ఎందుకు నన్ను టార్గెట్ చేసిండ్రు. నీ వెనక కూర్చున్న అక్కలను నమ్ముకోవద్దు.. మోసం చేస్తరని అన్నడు? ఏం మోసం చేశాం? ఏం ముంచినం? వీళ్లను ముంచినమా? ఎన్నికల సమయంలో కూడా నా నియోజకవర్గంలో మాట్లాడుతూ సబితక్క పొద్దునొక్క మాట, రాత్రి ఒక్క మాట మాట్లాడతది అన్నాడు. పొద్దునొక్క మాట, రాత్రి ఒక్క మాట ఏం మాట్లాడిన? ఎవరిని, ఎందుకు అవమానిస్తున్నవు? ఎందుకీ కక్ష ? ప్రతిసారీ టార్గెట్ చేస్తున్నరు. ఏం చేసినం మేము ఆడబిడ్డలం. సీఎం తన మాటలను ఉపసంహరించుకోవాలి..' అని సబిత డిమాండ్ చేశారు. సబిత ఆ మాట అనగానే స్పీకర్ మైక్ కట్ చేశారు. అంతకు ముందు 'సీఎం రేవంత్ ఏ పార్టీలో నుంచి వచ్చారు? కేసీఆర్ ఇంటిపై వాలిన కాకి నా ఇంటిపై వాలినా కాల్చివేస్తా అని గతంలో అన్నారు. ఇప్పుడు బీఆర్ఎస్ నుంచి అంత మందిని ఎందుకు చేర్చుకున్నారు..' అని సబిత నిలదీశారు.

# గవర్నర్‌గా జిష్ణుదేవ్‌వర్మ ప్రమాణస్వీకారం

సారవంతమైన వ్యవసాయ భూములతోపాటు వ్యాపార, వాణిజ్యానికి కేంద్రంగా తెలంగాణ ఉందన్నారు. యంగ్ అండ్ డైనమిక్ సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలోని ప్రభుత్వానికి, మంత్రివర్గానికి అభినందనలు తెలియజేశారు. ప్రజాస్వామ్యం, న్యాయం, కరుణ వంటి విలువలతో కూడిన మన రాజ్యాంగం నిర్దేశించిన బాటలో కలిసి నడుస్తూ మార్పు దిశగా ప్రయాణాన్ని ప్రారంభిద్దామని పిలుపునిచ్చారు. ఆర్థికాభివృద్ధి, సామాజిక సమానత్వం, పర్యావరణ పరిరక్షణతో కూడిన సుస్థిర అభివృద్ధి సాధించడమే తమ లక్ష్యమన్నారు. యువత, విద్య, సాధికారత, ఆరోగ్య సంరక్షణను ప్రాధాన్య అంశాలుగా తీసుకుంటామని చెప్పారు. రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేసేందుకు ప్రభుత్వం తీసుకున్న చొరవను ప్రశంసించారు. విమానాశ్రయంలో ఘనస్వాగతం: శంషాబాద్: ప్రమాణ స్వీకారానికి ముందు రాష్ట్ర నూతన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు శంషాబాద్ విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విమానాశ్రయంలో గవర్నర్‌కు పుష్పగుచ్ఛమిచ్చి స్వాగతం పలికారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, డీజీపీ జితేందర్, ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ తదితరులు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా గవర్నర్‌కు సాయుధ దళాలు గౌరవవందం చేశాయి.

# ఎటు చూసినా వినాశనమే

రాజ్యమేలింది. కొండపై నుంచి వచ్చిన వరద, బురద ధాటికి రోడ్లు, వంతెనలు కొట్టుకుపోవడంతో బుధవారం ఉదయం మాత్రమే పూర్తిస్తాయిలో సహాయక కార్యక్రమాలు మొదలుపెట్టగలిగారు. రెండ్రోజుల్లో 1,592 మందిని కాపాడినట్లు కేరళ సీఎం విజయన్ చెప్పారు. వేయి మందిని రక్షించిన ఆర్మీ: యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలతో రంగంలోకి దిగిన భారత సైన్యం దాదాపు 1,000 మందికిపైగా స్థానికులను సురక్షితంగా కాపాడింది. డిఫెన్స్ సెక్యూరిటీ కోర్ బృందాలు, ఎన్‌డీఆర్‌ఎఫ్ బలగాలు, తీరగస్తీ దళాలు సంయుక్తంగా చేపడుతున్న రెస్క్యూ ఆప రేషన్లతో చాలా మంది ప్రాణాలతో బయటపడ్డారు. హెలికాప్టర్లు, తాత్కాలిక వంతెనల సాయంతో ఘటనాస్థలి నుంచి వారికి జాగ్రత్తగా తీసు కొస్తున్నారు. కొందరు మానవహారంగా ఏర్పడి ఆ వలి ఒడ్డు నుంచి కొందరిని ఇటువైపునకు తీసు కొస్తూ సాహసంచేస్తున్నారు. డాగ్ స్క్వాడ్‌లతో పాటు స్థానికు తమ వంతు సాయం చేస్తున్నారు. శిబిరాలకు 8,017 మందిని తరలించారు. ఆదుకుంటున్న బెలీ వంతెనలు: 330 అడుగుల పొడవైన తాత్కాలిక బెలీ వంతెనలు నది ప్రవాహం ఆవలివైపు చిక్కుకున్న బాధితులను ఇటువైపు తీసు కొచ్చేందుకు ఎంతగానో ఉపయో గపడుతున్నాయి. 690 అడుగుల బెలీ వంతెనలను ఢిల్లీ కంటోన్మెంట్ నుంచి తెప్పి స్తున్నారు. మేప్పడి%-%చూరల్మల వంతెన నిర్మాణాన్ని యుద్ధప్రాతిపదికన చేపడు తున్నారు. నిఘా హెలికాప్టర్లు కొండప్రాంతాలు, నదీ ప్రవాహం వెంట తిరుగుతూ బాధితుల జాడ కోసం అన్వేషణ కొనసా గిస్తున్నాయి.

**పరిస్థితిని సమీక్షించిన ప్రధాని మోదీ**

దిగ్భ్రాంతికర ఘటనలో సహాయక చర్యలు, పునరావాసం తదితర చర్యల పురోగతిపై ప్రధాని మోదీ సమీక్ష జరిపారు. కేరళకు పూర్తిస్థాయిలో కేంద్రం మద్దతిస్తోందని కేంద్ర మంత్రి జార్జ్ కురియన్ ఘటనాస్థలిని సందర్శించిన సందర్భంగా చెప్పారు.




# రేవంత్ అన్‌ఫిట్ సీఎం

నోటికొచ్చినట్టు వాగడం సరికాదని హితవుపలికారు. 'ఆడబిడ్డలను పట్టుకొని ఏ ముఖం పెట్టుకొని వచ్చారంటారా? డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఏ ధైర్యంతో అలా మాట్లాడుతున్నరు.. మరి మీరేముఖం పెట్టుకొని వచ్చారు?' అంటూ నిలదీశారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, తక్షణమే సీఎం, డిప్యూటీ సీఎం బేషరతుగా క్షమాపణలు చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

**నేడు దిష్టిబొమ్మ దహనాలకు పిలుపు**

సీనియర్ మహిళా శాసనసభ్యులు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డిపై సీఎం చేసిన వ్యాఖ్యలకు నిరసనగా గురువారం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మల దహనానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. 'తెలంగాణ సంస్కృతిలో ఆడబిడ్డలకు ప్రత్యేక గౌరవం, స్థానం ఉన్నదన్న కనీస సోయిలేకుండా అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి తన స్థాయిని మరిచి చేసిన నీచమైన వ్యాఖ్యలను ప్రతి ఒకరూ ఖండించాల్సిన అవసరం ఉన్నది' అని పేర్కొన్నారు. సుదీర్ఘకాలం ప్రజల మన్ననలు అందుకుంటూ ప్రజలు, కార్యకర్తల ఆశీర్వాదంతో, అనేక త్యాగాలతో ప్రజాసేవ చేస్తున్న ఇద్దరు సీనియర్ మహిళా సభ్యులపై అహంకారంతో రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు తెలంగాణ ఆడబిడ్డలందరి మనసులను నొప్పించాయని, జీవితంలో ఎదగాలనుకుంటున్న ప్రతి ఆడబిడ్డకు ఆ వ్యాఖ్యలు అవమానకరమని కేటీఆర్ ధ్వజమెత్తారు.

# విపక్ష నేతగా నిలబెట్టాల్సింది పోయి మోసం చేశారు

**ఇంటికి వెళ్లి పార్టీ వీడొద్దని ఆవేదన పడినా ఫలితం లేకుండా పోయింది**

**స్వార్థం కోసం కాంగ్రెస్‌ను వదిలి బీఆర్ఎస్‌లో చేరిన మీరు బాధపడుతున్నా అని అంటున్నారు**

**ఇంకా ఏ ముఖం పెట్టుకుని సీఎం రేవంత్‌రెడ్డి గురించి మాట్లాడతారు?**

**అసెంబ్లీలో సబితపై ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఫైర్**



హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీ తనకు 2018లో సీఎల్పీ నేతగా, ప్రతిపక్ష నేతగా అవకాశం కల్పించిందని, ఒక దళితుడికి సీఎల్పీగా అవకాశం లభించడం రాష్ట్ర చరిత్రలోనే తొలిసారి అని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్‌లో దశాబ్ద కాలం మంత్రిగా పనిచేసిన సబితా ఇంద్రారెడ్డి తన వెనక ఉండి ప్రతిపక్ష నేతగా నిలబెట్టాల్సింది పోయి మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. చాలామంది నేతలతో కలిసి ఆమె ఇంటికి వెళ్లి పార్టీ విడిచి వెళ్లవద్దని, మీరు వెళ్తే సభ్యుల సంఖ్య తగ్గి ప్రతిపక్ష నేత హోదాను కోల్పోతానని, కాంగ్రెస్ పరువుపోతుందని ఆవేదన పడినా ప్రయోజనం లేకుండా పోయిందని వ్యాఖ్యానించారు. శాసనసభలో ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి మధ్య జరిగిన వాగ్వాదానికి స్పందిస్తూ ఆయన మాట్లాడారు. 'అధికారం, స్వార్థం కోసం కాంగ్రెస్ వదిలి టీఆర్ఎస్‌లో చేరిన మీరు బాధపడుతూ మాట్లాడుతున్నా అంటున్నారు. అసలు బాధ పడాల్సింది నేనా? కాంగ్రెస్ పార్టీనా? మీరా? ఇంకా ఏం ముఖం పెట్టుకుని సీఎం రేవంత్‌రెడ్డి గురించి మాట్లాడతా రు? పార్టీలు మారి పరువు తీసి మొత్తం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు' అని భట్టి విక్రమార్క తీవ్ర స్వరంతో మాట్లాడారు. వేరే పార్టీలో ఉన్న సబితను 2004లో కాంగ్రెస్‌లో చేర్చుకుని టికెట్ ఇచ్చి ఐదేళ్లు మంత్రిగా చేసినట్టు గుర్తు చేశారు. 2009లో మళ్లీ టికెట్ ఇచ్చి మళ్లీ ఆమెను మంత్రిని చేసి అత్యంత ముఖ్యమైన శాఖలు అప్పగించారన్నారు. 2014లో పార్టీ ఆమెకు టికెట్ ఇచ్చిందని, వాళ్ల అబ్బాయికి కూడా ఎంపీ టికెట్ ఇచ్చిందని భట్టి చెప్పారు.

**మోసం చేశారు: మంత్రి సీతక్క**

కాంగ్రెస్‌లో చేరిన (బీఆర్ఎస్) ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని కోరుతూ.. కాంగ్రెస్‌లో గెలిచి బీఆర్ఎస్‌లో చేరిన ఎమ్మెల్యేలతో గవర్నర్‌కు ఫిర్యాదు చేయించారని బీఆర్ఎస్‌పై మంత్రి సీతక్క మండిపడ్డారు. వారితో రాజీనామా చేయించి బీఆర్ఎస్‌లోకి తీసుకున్నారా? సబితతో రాజీనామా చేయించారా? అని నిలదీశారు. మీతో వస్తామని చెప్పి ఒకరిద్దరు మహిళలు ఏం చేశారో తనకు తెలుసని, ఆ బాధను సీఎం అనుభవించారని చెప్పారు. (కాంగ్రెస్‌లో చేరేందుకు) ఢిల్లీకి వస్తున్నామని వారు చెప్పడంతో సీఎం రేవంత్.. రాహుల్ గాంధీ వద్ద సమయాన్ని తీసుకున్నారని, ఆ తర్వాత రాకుండా మోసం చేశారన్నారు. ఆ బాధ అనుభవించిండు కాబట్టే కేటీఆర్‌కు సీఎం సూచన చేశారన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ ఆమెను ఉద్దేశించి నీకేం తెలియదు అనగా, నీ దురహంకారాన్ని బంద్ చేసుకో అని సీతక్క తీవ్ర స్వరంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ వారికి ఎంతో చేసిందని, అదే కాంగ్రెస్‌కి వ్యతిరేకంగా మాట్లాడుతుంటే వారిద్దరు చప్పట్లు కొట్టడం సబబేనా? అని సబిత, సునీతా లక్ష్మారెడ్డిని ఉద్దేశించి ప్రశ్నించారు.

**ఆసక్తి లేకుంటే వెళ్లిపోవచ్చు: మంత్రి శ్రీధర్‌బాబు**

సభా నాయకుడు సీఎం మాట్లాడుతున్నప్పుడు సభ్యులందరూ సభలో కూర్చొని ఉండాలనే సంప్రదాయం ఉందని, కూర్చునే ఆసక్తి లేని వాళ్లు వెళ్లిపోవచ్చని శాసనసభ వ్యవహారాల మంత్రి డి.శ్రీధర్‌బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ మాట్లాడుతున్నప్పుడు బీఆర్ఎస్ సభ్యులు స్పీకర్ వెల్ వద్ద చేరి ఆందోళన చేయడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. శాసనసభ వ్యవహారాల మంత్రిగా తనకున్న అధికారాలను సైతం ప్రశ్నిస్తూ కొత్త సంప్రదాయానికి తెరలేపారని మండిపడ్డారు. తీరు మారకపోతే సభలో (సస్పెన్షన్ తరహా) తీర్మానం చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు.

# సాగర్‌కు పోటెత్తిన కృష్ణమ్మ

**161.97 టీఎంసీలకు పెరిగిన నిల్వ.. రేపట్నుంచి ఎడమకాల్వకు నీటి విడుదల..**

హైదరాబాద్/దోమలపెంట: నాగార్జునసాగర్ ప్రాజెక్టులోకి కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోంది. బుధవారం సాయంత్రం 6 గంటలకు నాగార్జునసాగర్‌లోకి 2,18,622 క్యూసెక్కుల నీరు చేరుతుండటంతో నీటినిల్వ 526.8 అడుగుల వద్ద 161.97 టీఎంసీలకు చేరుకుంది. సాగర్ నిండాలంటే ఇంకా 151 టీఎంసీలు అవసరం. ఎగువ నుంచి భారీ వరద వస్తున్న నేపథ్యంలో మరో ఐదారు రోజుల్లో నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిండుతుందని అధికారవర్గాలు అంచనా వేస్తున్నాయి. జూరాల, సుంకేశుల నుంచి శ్రీశైలం ప్రాజెక్టులోకి 3,62,411 క్యూసెక్కుల నీరు చేరుతుండగా.. ఎనిమిది గేట్లు పది అడుగుల మేర ఎత్తి.. కుడి, ఎడమగట్టు కేంద్రాల్లో విద్యుదుత్పత్తి చేస్తూ 2,83,360 క్యూసెక్కుల నీటి ని దిగువకు వదిలేస్తున్నారు.

ఆ జలాలు నాగార్జునసాగర్ వైపు పరుగులు తీస్తున్నాయి. మహారాష్ట్ర, కర్ణాటకల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో కృష్ణా ప్రధాన పాయతోపాటు మలప్రభ, ఘటప్రభలు వరదెత్తుతున్నాయి. దీంతో ఆల్మట్టి, నారాయణపూర్ డ్యామ్‌లలోకి వరద ఉధృతి పెరిగింది. ఆల్మట్టి డ్యామ్‌లోకి 3.42 లక్షల క్యూసెక్కుల నీరు చేరుతుండగా.. 3.50 లక్షల క్యూసెక్కులను దిగువకు వదిలేస్తున్నారు. నారాయణపూర్ డ్యామ్‌లోకి 3.35 లక్షల క్యూసెక్కుల నీరు చేరుతుండగా.. 3.22 లక్షల క్యూసెక్కులను దిగువకు విడుదల చేస్తున్నారు. జూరాల ప్రాజెక్టులోకి 2.95 లక్షల క్యూసెక్కుల నీరు చేరుతుండగా.. 2.81 లక్షల క్యూసెక్కులను దిగువకు వదిలేస్తున్నారు. తుంగ, భద్ర, ఉప నదులు ఉప్పొంగి ప్రవహిస్తుండటం.. భద్ర డ్యామ్ గేట్లు ఎత్తివేయడంతో గురువారం ఉదయం 9 గంటల నుంచి తుంగభద్రలో ప్రవాహం రెండు లక్షల క్యూసెక్కులకు చేరుతుందని డ్యామ్ అధికారులను సీడబ్ల్యూసీ(కేంద్ర జలసంఘం) అప్రమత్తం చేసింది. ఆ మేరకు దిగువకు వరదను విడుదల చేస్తామని తుంగభద్ర బోర్డు అధికారులు ఏపీ, తెలంగాణ అధికారులను అప్రమత్తం చేశారు. కృష్ణా, తుంగభద్రల్లో వరద పెరిగిన నేపథ్యంలో గురువారం నుంచి శ్రీశైలానికి చేరే వరద మరింత పెరగనుంది.

## మహా ధర్నాను విజయవంతం చేయాలి



మహబూబాబాద్ జిల్లా జన సముద్రం న్యూస్ రిపోర్టర్ జూలై 31 2024 మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ కార్యాలయం లో ఆగస్టు 3 2024 నా జరిగే మహా ధర్నాను విజయవంతం చేయాలని టిఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి మల్కం వీరాస్వామి గారు కోరారు మంగళవారం గంగారం ఎంర్సి భవనం లో అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సమావేశం లో ఆయన మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖలో అక్రమ దీప్యూటే షన్లను రద్దు చేయాలని పదోన్నతుల ప్రక్రియలో జరిగిన పొరవెాట్లను విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ ఈ మహా ధర్నాను నిర్వహిస్తునట్లు తెలిపారు సమావేశంలో ఎస్.సమ్మయ్య సిఎచ్.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## కోనో కార్పస్ మరియు ఏడాకుల చెట్లను తక్షణమే తొలగించాలని కమిషనర్ కు వినతి

జనసముద్రం న్యూస్ ప్రతినిధి కరీంనగర్ జూలై 31:హుజురాబాద్ : మున్సిపల్ పరిధిలో గతంలో నాటిన కోనోకార్పస్ మరియు ఏడాకుల చెట్ల వల్ల వచ్చే దుష్ఫలితాలను నివారించుటకై పట్టణ పరిధిలో ఉన్న ఈ చెట్లను తక్షణమే తొలగించాలని విద్యానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు జీకే రైతు మిత్ర సమన్వయ సమితి ల ఆధ్వర్యంలో హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య కి వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలకు అనారోగ్యాన్ని కలిగించే శ్వాస కోస వ్యాధులను కలిగించే, భూగర్భ జలాలను అధికంగా తీసుకుని, పర్యావరణానికి కీడు చేసే కోనోకార్పస్ మరియు ఏడాకుల చెట్లను తక్షణమే తొలగించి ప్రజలను అనారోగ్యం నుంచి కాపాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు జీకే రైతు మిత్ర సమన్వయ సమితి సాగి వీరభద్రరావు, చందుపట్ల జనార్ధన్, గూడూరి స్వామిరెడ్డి, బత్తుల మనోజ్, పసుల స్వామి, కోటోజు జ్యోతిరాణి, బండ సంపత్ రెడ్డి, రాజిరెడ్డి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా శ్రేయస్సే తమ ధ్యేయం

మంచిరియల ప్రతినిధి జూలై 31 (జన సముద్రం) ప్రజా శ్రేయస్సే తమ ధ్యేయంగ పని చేసినము నిరంతరం ప్రజల మధ్య అందుబాటులో ఉండి ప్రజల సమస్యలు తెలుసుకుంటూ ప్రజల అవసరాలు తీర్చినట్టు పదవి విరమణ పొందిన మాజీ ఎంపీపీ మధాది సరోజ రవీందర్ రావు మాజీ జెడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్ మరియు ఎంపీటీసీ మధుసూధన్ రావు పొనుకల్ మాజీ సర్పంచ్ జక్కు బుమేశ్ అన్నారు జన్నారం మండల కేంద్రం లో వారిని గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది ఇ కార్యక్రమం లో పోనుకల్ గౌడ సంఘం అధ్యక్షుడు పొడేటి సతీష్ గౌడ్ జన్నారం మండల గౌడ సంఘం అధ్యక్షుడు ముల భాస్కర్ గౌడ్ మంచిరియల్ జిల్లా నాయకులు బాలసాని శ్రీనివాస్ గౌడ్ ఒల్లాల నర్సగౌడ్ మండల నాయకులు గర్రిపెల్లి శంకర్ గౌడ్ ఎరుకల రమేశ్ గౌడ్ బర్రగడ్డ సతీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు



## ఆర్టీసీ కండక్టర్ వేల్పుల ప్రభాకర్ ఉద్యోగ విరమణ

జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి//హుజూరాబాద్ జూలై 31:హుజురాబాద్ ఆర్టీసీ డిపోలో కండక్టర్ గా ఉద్యోగ విరమణ చేసిన వేల్పుల ప్రభాకర్ దంపతులను కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ ఇమ్మడి దయాకర్ శాలువ , పూలమాలతో ఘనంగా సన్మానించారు. హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామానికి చెందిన వేల్పుల ప్రభాకర్ పేదరిక దళిత కుటుంబంలో జన్మించి కష్టపడి చదువుకొని 1994 మార్చిలో ఏపీఎస్ ఆర్టీసీలో కండక్టర్ గా ఉద్యోగంలో చేరారు. స్వతహాగా సామాజిక సమస్యల పట్ల స్పందించే ప్రభాకర్ ఆర్టీసీలో యూనియన్ లో సభ్యునిగా తోటి కార్మిక సంఘంలో చురుకుగా పనిచేసే కార్మిక సమస్యల పైన నిత్యం పోరాడినారు. తెలంగాణ ఉద్యమం జరుగుతున్న కాలంలో ఆర్టీసీ కార్మికులను ఏకం చేసి ఉద్యమంలో చురుకుగా పాల్గొని హుజురాబాద్ ఆర్టీసీ యూనియన్ కు రాష్ట్రంలోనే గుర్తింపును తీసుకొచ్చారు. సమాజంలో దళిత బహుజన ఉద్యమాలలో కూడా చురుకుగా పాల్గొనేవారు . 30 సంవత్సరాలు ఆర్టీసీలో పనిచేసి జూలై 31న పదవీ విరమణ చేశారు ఈ సందర్భంగా ఆర్టీసీ ఉద్యోగులు అంబేద్కర్ వాదులు ప్రజాసంఘాల నాయకులు స్నేహితులు ఘనంగా ప్రభాకర్ దంపతులను సన్మానించారు . సన్మానించిన వారిలో బాబు జగజీవన్ రామ్ జయంతి కమిటీ చైర్మన్ రొంటాల సుమన్, ఎంఐఎఫ్ గౌరవ అధ్యక్షుడు వేల్పుల రత్నం, పీవీ జిల్లా సాధన సమితి కమిటీ సభ్యులైన సైదాపూర్ మాజీ ఎంపీపీ పోడిశెట్టి వెంకటరాజం, భీమోజు సదానందం, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ తడికమళ్ళ శేఖర్, సీనియర్ రిపోర్టర్ కేసిరెడ్డి నరసింహారెడ్డి, మరియు కేసరి మధుకర్ రావు, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు వేల్పుల విజయ్ కుమార్, ఎర్ర కుమార్, ప్రజా సంఘాల నాయకులు బత్తుల రాజలింగం, ఆర్టీసీ ఉద్యోగి మొలుగూరి కొమరయ్య, రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగి బొడిగ మల్లయ్య , టీచర్ జూపాక వీరస్వామి, కుడికాల ప్రభాకర్, మొలుగు శ్రీధర్, తదితరులు ఉన్నారు.కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో బుధవారం రోజు ఉద్యోగ విరమణ చేస్తున్న ప్రముఖ అంబేద్కర్ వాది అయిన శ్రీ వేల్పుల ప్రభాకర్ ని శాలువా తో సత్కరించి శుభాకాంక్షలుతెలియజేసినారు..వీరిలో హుజురాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కొల్లూరి కిరణ్ కుమార్, మిడిదోడ్డి శ్రీనివా,స్ మిడిదొడ్డి రాజు, గంట కిరణ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నడం జరిగింది.

# ఉధృతంగా మారిన ఆటో యూనియన్ల జె ఏ సి

### ప్రత్యేక ఆటో కార్పొరేషన్ ను ఏర్పాటు చేయాలి






జనసముద్రం : జూలై 31 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం ఈ నెల 30 అర్ధరాత్రి నుండే రాష్ట్ర వ్యాప్తంగా ఆటో జే ఏ సి నాయకులను,కార్యకర్తలను అరెస్టు చేసిన పోలీసులు అరెస్టు చేసిన ఆటో నాయకులను కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలి. తెలంగాణ రాష్ట్ర ఆటో యూనియన్ల జె ఏ సి అధ్యక్షులు మంద రవికుమార్.. వందలాది మంది ఆటో డ్రైవర్లు ఒక్కసారిగా అసెంబ్లీ ముందు ప్రత్యక్షమై నిరసన కార్యక్రమం తెలియ చేస్తుండగా వెంటనే పోలీసులు నాయకులను కార్యకర్తను చదరగొట్టి ముఖ్యమైన నాయకులను అరెస్టు చేసి హైదారాబాద్ గోషామహల్ శైనయత్ గంజ్ పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగినది.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మంద రవికుమార్ మాట్లాడుతూ అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని రేపు ఎల్లుండి జరిగే రెండు రోజుల అసెంబ్లీ సమావేశాల్లో ఆటో కార్మికుల కోసం ప్రత్యేక బడ్జెట్ వేయి కోట్ల రూపాయలను కేటాయించాలని అలాగే ఆత్మహత్య చేసుకున్న ఆటో డ్రైవర్ కుటుంబాలకు 25 లక్షల రూపాయలు చెల్లించాలని 8000 ఉన్న ఇన్సూరెన్స్ ను వెయ్యి రూపాయలకు తగ్గించాలని ప్రత్యేక ఆటో కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి దార మధు,రాష్ట్ర ఉపాధ్యక్షులు మాతంగి శివరాజ్,రాష్ట్ర కార్యదర్శి వేల్పుల నరేష్,పెద్దపల్లి జిల్లా ఇంచార్జీ కాన పేట రాజయ్య, రామగుండం కార్పోరేషన్ ఇంచార్జీ ఆంబాల శంకర్,డ్రైవర్స్ యండి ముక్తర్, కాసు శ్రీనివాస్, గట్ల వీరస్వామి, తిరుపతి, భద్రయ్య, చారి, మహేందర్, ప్రసాద్, జిలెందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### రేకొండ,నవాబుపేట గ్రామాల్లో ఓపెన్ జిమ్ ల నిర్మాణాల కోసం భూమి పూజ

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి



చిగురుమామిడి, జనసముద్రం న్యూస్ జులై 31:ప్రజల ఆరోగ్యమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని, ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ ఆహ్లాదకరమైన వాతావరణంలో ఓపెన్ జిమ్ లను ప్రభుత్వం నిర్మిస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి తెలిపారు.బుధవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రేకొండ,నవాబుపేట గ్రామాల్లో 5 లక్షల రూపాయలతో నిర్మించనున్న ఓపెన్ జిమ్ లకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతి రెడ్డి కొబ్బరికాయలు కోట్టి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా కంది తిరుపతిరెడ్డి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందన్నారు. బహిరంగ ప్రదేశాల్లో పేద మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండేలా ఓపెన్ జిమ్ లను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.మండలంలోని 9గ్రామాలకు ఒక్కో గ్రామానికి 5లక్షల రూపాయలను ఓపెన్ జిమ్ ల నిర్మాణానికి మంజూరు చేసినట్లు వివరించారు. అధికారంలోకి వచ్చిన అతి తక్కువ సమయంలోనే గ్రామాల అభివృద్ధికి అనేక నిధులను కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు.ఓపెన్ జిమ్ లను మంజూరు చేసిన రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులుధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టుమల్ల రవీందర్,జిల్లా డీసీసీ అధికార ప్రతినిధి ఐరెడ్డి సత్యనారాయణ రెడ్డి,జిల్లా డీసీసీ అధికార ప్రతినిధి దాసరి ప్రవీణ్ కుమార్ నేత,గ్రామ శాఖ అధ్యక్షుడు ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి,మండల ఉపాధ్యక్షుడు ఠాగూర్ నరేందర్ సింగ్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి షాబొద్దీన్, మహిళా అధ్యక్షురాలు రొంటాల లావణ్య,జిల్లా యూత్ నాయకులు బోయిని నరేష్,సింగిల్ విండో డైరెక్టర్ కూతురు రవీందర్ రెడ్డి,సోషల్ మీడియా అధ్యక్షుడు బోయినీ వేణుగోపాల్,మండల యూత్ నాయకులు గొట్టే రఘుబాబు,వరుకొలు సంతోష్,జిల్లా వికలాంగుల కన్వీనర్ కంది నాగరాజు,గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు కోక్కీస శ్రీనివాస్,వర్ణ కొండారెడ్డి,పరిపాటి జైపాల్ రెడ్డి,మాజీ ఉపసర్పంచ్ మోర ప్రవీణ్ కుమార్,పిట్టల వెంకట్రాజం,దొడ్ల రమణ,పిట్టల అంబయ్య, దొడ్ల వెంకటరెడ్డి,గొడిశాల సుభాష్,సిద్ధి రాజ్ కుమార్, దుడ్డెల పుష్ప,బిసి సెల్ అధ్యక్షుడు పిల్లి కొమురయ్య, గ్రామ కో ఆప్షన్ నెంబర్,ఠాగూర్ జితేందర్ సింగ్, గ్రామ శాఖ యూత్ అధ్యక్షుడు రాణా ప్రతాప్ సింగ్,మాడ శ్రీనివాస్,ఠాగూర్ దిలీప్ సింగ్,పిరాల తిరుపతి, సిద్ధి రాజ్ కుమార్, పాల్గొన్నారు.



## బదిలీ పై వెళ్తున్న ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ కు ఆత్మీయ వీడ్కోలు

మహబూబాబాద్ జిల్లా జన సముద్రం న్యూస్ రిపోర్టర్ గంగారం 31జూలై 2024 గంగారం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసులో గత 5సం.రాలు గా ప్రజలకు ఎల్లవేలల అందుబాటులో ఉండి ప్రజలకు సేవలందించిన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ దరావత్ తార ఇటీవల జరిగిన ప్రభుత్వ ఉద్యోగుల బదిలీల్లో భాగంగా గంగారం నుండి నామలపాడు వెళ్తున్న సందర్భంగా ఆ బీట్ ఆఫీసర్ అందించించిన సేవలను ఎప్పటికీ మర్చిపోలేము అని గుర్తుచేసుకుంటూ అభిమానం తో శాలువా కప్పి పూల బొక్కె అందించి ఆత్మీయ వీడ్కోలు చెప్పిన గంగారం మండల్ జన సముద్రం జర్నలిస్టు మెంతినీ సురేష్ మరియు ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు దార చిరంజీవి మెంతినీ వెంకటేష్ పాల్గొన్నారు



## బదిలీపై వచ్చిన హర్షవర్ధన్ ను సన్మానించిన గొల్ల కురుమ సంఘం నాయకులు.

సంగారెడ్డి జిల్లా ఝరసంగం మండల్ జన సముద్రం ప్రతినిధి:- కథనం 31జూలై.

ఝరసంగం:- మండల పరిధిలో పశు వైద్య కేంద్రంలో అనేక సేవలు అందించిన సునీల్ దత్తు బదిలీపై వెళ్లడంతో, అదే స్థానంలో నూతనంగా బదిలీపై విచ్చేసిన హర్షవర్ధన్ ను గొల్ల కురుమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ఇద్దరికీ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. పశువైద్యశాలలో అనేక సేవలు అందించి గుర్తింపు, పొందాలని వారు కోరారు. ఇందులో భాగంగా మాజీ ఎంపీటీసీ గుండప్ప యాదవ్, గొల్ల కురుమ సంఘం సభ్యులు , మాజీ సుభాష్ యాదవ్, లక్ష్మణ్ యాదవ్, యాదయ్య యాదవ్, మానిక్ యాదవ్, విట్టల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## గీత కార్మికుని పరామర్శ

జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి//ఇల్లంతకుంట//కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండలం లోని సీరిసేడు గ్రామానికి చెందిన గీతా కార్మికుడు నాగపురిసంతోష్ గౌడ్ (30) వృత్తిరీత్యా ఈ నెల 18 వ తేదీన తాటి చెట్టు ఎక్కి ప్రమాదానికి గురయ్యాడు.అతన్ని బుధవారం రోజు సర్వాయిపాపన్న మోకుదెబ్బ గౌడ సంఘము రాష్ట వ్యవస్థాపక అధ్యక్షులు జక్కె వీరస్వామిగౌడ్ ,సంగం నాయకులు పరామర్శించారు.ఈ సందర్భముగా రాష్ట అధ్యక్షులు జక్కెవీరస్వామిగౌడ్ మాట్లాడుతు నిరుపేద గీతా కార్మికుడైన నాగపురి సంతోష్ గౌడ్ కు ఇద్దరు చిన్నపిల్లలని సొంత ఇల్లు కూడా లేదని ప్రభుత్వం అతని కుటుంబాన్ని ఆదుకోవాలని వీరస్వామిగౌడ్ కోరారు.త్వరగా కాటమయ్య రక్షణ కవచలు అందించి గీతా కార్మికుల ప్రాణాలు కాపాడాలని వీరస్వామిగౌడ్ అన్నారు.గత 2 సంవత్సరాలుగా ప్రమాద మరియు చనిపోయిన గీతా కార్మికులకు ఎక్సగ్రేషియా అందక ఎదురు చూస్తాన్నారని త్వరగా ఏక్స్ గ్రేషియా అందించాలని డిమాండ్ చేశారు.గత ప్రభుత్వం లాగే రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా గీతా కార్మికులను చిన్న చూపు చూస్తున్నదని సంఘము నాయకులు అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట ఉపాధ్యక్షులు గండి రంజిత్ కుమార్ గౌడ్ జిల్లా అధ్యక్షులు బొమ్మిడి గణపతి రాజ్ గౌడ్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి ముంజాల కుమార్ గౌడ్ పాల్గోన్నారు.



## భారతీయ జనతా పార్టీ మండల సమావేశం

## జన్నారం గ్రామ గ్రామాన బిజెపిని బలోపేతం చేస్తాం.

జన్నారం మండల రిపోర్టర్ జన సముద్రం న్యూస్ జులై 31మంచిర్యాల జిల్లా ఖానాపూర్ నియోజకవర్గం లోని జన్నారం పట్టణంలో భారతీయ జనతా పార్టీ మండల సమావేశం మండల పార్టీ అధ్యక్షులు జి మధుసూధన్ రావు గారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండల సమస్యలపై పలు తీర్మానాలు చేయడం అయినది.ఈ కార్యక్రమానికి రాష్ట్ర నాయకులు రితీష్ రాథోడ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం లో పలు సమస్యలను ఎంపీ గేడం నగేష్ గారి దృష్టికి తీసుకెళ్లి సమస్యల్ని పరిష్కరించడానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. గ్రామ గ్రామాన బిజెపిని బలోపాతం చేస్తామని జన్నారం బిజెపి మండల అధ్యక్షుడు మధుసూదన్ రావు అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొంతం శంకరయ్య, మొర్చ జిల్లా అధ్యక్షులు అజ్మీరా బద్రి నాయక్,మండల కిసాన్ మొర్చఅధ్యక్షులు బెడద గోపాల్,పట్టనా అధ్యక్షులు రాగుల సూర్యం,ప్రధాన కార్యదర్శి ఎరుకల రమేష్ గౌడ్,బూరగడ్డ జగన్ మండల అధ్యక్షులు ముడుగు ప్రవీణ్ ,బీజేపీ నాయకులు బొంతల మల్లేష్,సుర వెంకటేష్ ,సేపూరి గోపాల్ ,బూత్ అధ్యక్షులు వేయికండ్ల రవి సాధ సింగ్ పున చారి పెద్ది ప్రభాకర్ అప్పల జలపతి,గూడ గంగాధర్ ,సింద దిలీప్ మళ్ళల మహేష్ లక్ష్మి రాజం, బండి రాజన్న,జిల్లా కార్యదర్శి పవన్, శ్రీరాముల గంగాధర్ తదితరులు పాల్గొనడం జరిగింది.



## నవాబ్ పేట గ్రామంలో ఓపెన్ జిమ్ కోసం భూమిపూజ

//జన సముద్రం న్యూస్ ప్రతినిధి కరీంనగర్//

చిగురుమామిడి: నవాబుపేట గ్రామంలో కాంగ్రెస్ నాయకులు ఓపెన్ జిమ్ కోసం భూమి పూజ చేసి ప్రారంభించారు.ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన ఎనిమిది నెలల్లో నవాబుపేట గ్రామానికి మంత్రిగారి చొరవతో దాదాపు 18 లక్షలు మంజూరు చేయడం జరిగింది. రైతుల పార్టీ కాంగ్రెస్ పార్టీ అలానే అభివృద్ధి అనేది కాంగ్రెస్ పార్టీతోనే జరుగుతుంది అని అన్నారు. ప్రజా పాలన అంటే ఇలాగే ఉంటుంది అని అన్నారు ఎన్నికల ఇచ్చినట్టే మాట నిలబెట్టుతుంది కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన పార్టీ అని అన్నారు... ఇట్టి కార్యక్రమం లో పాల్గొన్న..జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టిమల్లె రవీందర్, జిల్లా డీసీసీ అధికార ప్రతినిధి ఐరెడ్డి సత్యనారాయణ, జిల్లా డీసీసీ అధికార ప్రతినిధి దాసరి ప్రవీణ్ కుమార్ నేత, గ్రామ శాఖ అధ్యక్షుడు ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు ఠాగూర్ నరేందర్ సింగ్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి షాబుద్దీన్, సింగిల్ విండో డైరెక్టర్ కూతురు రవీందర్ రెడ్డి, సోషల్ మీడియా అధ్యక్షుడు బోయినీ వేణుగోపాల్, మండల యూత్ నాయకులు గొట్టే రఘుబాబు, వరుకొలు సంతోష్, జిల్లా వికలాంగుల కన్వీనర్ కంది నాగరాజు,గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు కోక్కిస శ్రీనివాస్, బిసి సెల్ అధ్యక్షుడు పిల్లి కొమురయ్య, గ్రామ కో ఆప్షన్ నెంబర్, ఠాగూర్ జితేందర్ సింగ్, గ్రామ శాఖ యూత్ అధ్యక్షుడు రాణా ప్రతాప్ సింగ్, మాజీ వార్డ్ నెంబర్ మాడ శ్రీనివాస్, ఠాగూర్ దిలీప్ సింగ్,బాలయ్య,మహంకాళి రవి, పిల్లి సామి, గూళ్ళ శ్రావణ్, తదితరులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## పౌర హక్కుల దినోత్సవం

## జన్నారం బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం.

జన్నారం మండల రిపోర్టరు జన సముద్రం న్యూస్ జులై 31మంచిర్యాల జిల్లా. ఖానాపూర్ నియోజకవర్గం, జన్నారం మండలం లోని కలమడుగు గ్రామంలో, పౌర హక్కుల దినోత్సవం కార్యక్రమం ను కలమడుగు రైతు వేదిక నందు నిర్వహించడం జరిగింది.ఇట్టి సమావేశం నందు.బాల్య వివాహాలు నిర్మూలన కుల వివక్ష అంటరానితనం పై అవగాహనా పౌరుని యొక్క హక్కులు మరియు బాధ్యతల పై అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమం లో, జన్నారం మండల తహసీల్దార్, సెకండ్ ఎస్సై, పంచాయతీ సెక్రటరీ, %ంఎ% హాస్టల్ వార్డెన్ , ఏ ఈ ఓ గ్రామస్తులు పాల్గొన్నారు.



## పింగల్ అన్న యువసేన,శ్యామన్న యువసేన ఆధ్వర్యంలో ఆర్థికసాయం అందజేత

యాదాద్రి భువనగిరి జిల్లా జూలై.31,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం జంపల్లి గ్రామం చింత బోర్డు తండాకు చెందిన ఇస్లావత్ రవి కుమారుడు అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబానికి పింగల్ అన్న యువసేన,శామన్న యువసేన ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ బీబీనగర్ మండల అధ్యక్షులు జంపల్లి గ్రామవాసి మూడవత్ రాజేందర్ నాయక్,జంపల్లి మాజీ ఎంపీటీసీ వాణి వీరు నాయక్,గ్రామ శాఖ అధ్యక్షులు నగేష్,కాంగ్రెస్ నాయకులు మూడవత్ వెంకటి,ఇస్లావత్ గణేష్ నాయక్,ఇస్లావత్ బాలు నాయక్,మూడవతు రమేష్ నాయక్,రాజు నాయక్,ఏర్పుల నాగరాజు, నరేష్ యాదవ్,రజినీకాంత్,లింగ నాయక్,సూర్య నాయక్,విద్యా నాయక్ పాల్గొన్నారు.



## పదవీ విరమణ పొందిన తాసిల్దార్ సంజీవ్ రావు ను సన్మానించిన సర్పంచ్.

సంగారెడ్డి జిల్లా ఝరసంగం మండల్ జన సముద్రం ప్రతినిధి:- కథనం 31జూలై.

ఝరసంగం:- మండల పరిధిలో తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ గా అనేక సేవలు అందించి ఉద్యోగ పదవి విరమణ పొందుతున్న సందర్భంగా బుధవారం ఆయన కార్యాలయంలో ప్యాలవరం గ్రామ స్థానిక సర్పంచ్ రాజ్ కుమార్, శాలువాతో సన్మానించి పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట గ్రామ స్థానిక ఉప సర్పంచ్ మాణిక్యం యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# డబల్ బెడ్ రూంల నిర్మాణాలు పూర్తి చేసి లబ్ధిదారులకు స్వాధీనం చేయాలి

### బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి

### డబల్ బెడ్ రూములు పూర్తిచేసి స్వాధీనం చేయకపోతే ఆందోళనలు తప్పవు

### – బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి



చొప్పదండి(జనసముద్రం న్యూస్):కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలంలో చొప్పదండి ఆర్నకొండలలో నిర్మిస్తున్న డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేయించాలని ఆర్నకొండలో పూర్తయిన ఇళ్లను లబ్ధిదారులకు స్వాధీనం చేయాలనిబిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన కరీంనగర్ బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ తో కలిసి ఆర్నకొండ డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించి అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పాలకుల నిష్క్రియా పరత్వం వలనచొప్పదండి ఆర్నకొండలలో డబల్ బెడ్ రూమ్ లు నిర్మాణం పూర్తి కాక, వినియోగంలోకి రాక వెచ్చించిన 14 కోట్ల రూపాయల ప్రజా ధనం బూడిదలో పోసిన పన్నీరుగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.చొప్పదండిలో 169 డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం అర్ధాంతరంగా ఆగిపోయిందని గత ఎనిమిది నెలలుగా డబల్ బెడ్ రూమ్ ల పురోగతి గురించి రివ్యూ చేయడానికి జిల్లా మంత్రి గారికి రికాం దొరకడం లేదని కలెక్టర్ గారికి సమీక్ష చేయడానికి సమయం ఉండక పోవటం శోచనీయమని అన్నారు ఒకవైపు వరసగా కురుస్తున్న వర్షాలతో ఇల్లు లేని లబ్ధిదారులు తాటీపత్రిల కింద కూలిన ఇండ్లలో గుడిసెలలో నానా అగచాట్లు పడుతూ ఉంటే మరోవైపు సగం పూర్తయిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లు మేకల పాకలుగా పశువుల కొట్టాలుగా మారడం చూసిన చొప్పదండి ప్రజల గుండెలు తరుక్కు పోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్నకొండలో నిర్మాణం పూర్తయి లబ్ధిదారులకు నంబర్లు కూడా కేటాయించబడ్డ డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు కేవలం కరెంట్ కనెక్షన్ నల్లా కనెక్షన్ ఇప్పించకపోవడం వలన లబ్ధిదారులు అందులో నివాసం ఉండలేకపోతున్నారని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం తక్షణము స్పందించి ఆర్నకొండలో ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు విద్యుత్, నీటి సౌకర్యం కల్పించాలని అదేవిధంగా చొప్పదండిలో నిలిచిపోయిన డబల్ బెడ్ రూమ్ నిర్మాణ పనులు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. లేని పక్షంలో నిరుపేద డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల పక్షాన భారతీయ జనతా పార్టీ క్షేత్రస్థాయిలో ఉద్యమాలకు శ్రీకారం చుడుతుందని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో బిజెపి చొప్పదండి పట్టణ అధ్యక్షుడు బత్తిని ప్రశాంత్,బీజేపీ జిల్లా కార్యదర్శి చెపురి సత్యనారాయణ,మాజీ అసెంబ్లీ కన్వీనర్ మొగిలి సారయ్య ప్రధాన కార్యదర్శులు గొల్ల గట్టయ్య,చిల్లా శ్రావణ, భూపాల పట్నం మాజీ ఉపసర్పంచ్ బైరగోని కిట్టుగౌడ్, పాకాల మహేష్, దండే వెంకటేష్ , ఎరుకల తిరుపతి గౌడ్, అమరగాని రాజు, దామెర మధుసూదన్ రెడ్డి, దుష్యంత్ రెడ్డి, మ్యాకల రాములు, జక్కుల అంజయ్య, మొగిలి మహేష్, శంకర్, గొల్లపల్లి మునీన్దర్, లబ్ధి దారులు మల్యాల కొండయ్య, జక్కుల పాపయ్య, శ్రీనివాస్ వెంకటవ్వ, రాజవ్వ, కాదాసి శోభ తదితరులు పాల్గొన్నారు.

# వరి నాటు పొలంలో సీఎం రేవంత్ రెడ్డికి పాలాభిషేకం చేసిన రైతులు



తుంగతుర్తి ప్రతినిధి జులై 31 జన సముద్రం న్యూస్సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలో రైతుల తమ సొంత భూములలో పాలాభిషేకం చేసి సీఎం కేసీఆర్ కు కృతజ్ఞతలు తెలుపుతూ తెలంగాణ రాష్ట్రంలో ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి రైతులు,రైతు కూలీల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో యువ కాంగ్రెస్ నాయకులు, రైతుల ఆధ్వర్యంలో రుణ మాఫీ సంబరాలు నిర్వహించారు. రైతు తన పొలంలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఎమ్మెల్యే మందుల సామేల్ ల చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి మిఠాయిలు పంచుకున్నారు. యువ కాంగ్రెస్ నాయకులు కొండగడుపుల నవీన్ మాట్లాడుతూ....... గత ప్రభుత్వంలో కేసీఆర్ గారు మాటలతో కోటలు కట్టి రైతులను,నిరుద్యోగులను మభ్యపెట్టి దశాబ్ద కాలం అధికారం చేపట్టి మోసం చేశారని అన్నారు. వారు రైతు రుణ మాఫీ ఇదిగో అదిగో చేస్తున్నామంటూ ఎన్నికల ముందు రైతుల సెల్ ఫోన్ లకు మెసేజ్ లకే పరిమితం అయ్యారని అన్నారు.కానీ ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ చేసి రైతుల కళ్లల్లో ఆనందం చూశారని అన్నారు. రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడపడం కోసం కృషి చేయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. దాంట్లో భాగంగా భూమిలేని రైతు కూలీలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇవ్వనున్నట్లు తెలిపారు ఇందిరమ్మ ఇండ్లు నియోజకవర్గానికి 3600 చొప్పున ఇవ్వనున్నట్లు తెలిపారు ప్రజా సంక్షేమానికి మారుపేరుగా కాంగ్రెస్ పార్టీ నిలుస్తుందని గత చరిత్రలు చెబుతున్నాయని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో..... రైతులు కొండగడుపుల ఎల్లయ్య, బొంకూరి బిక్షం, బొంకూరి సోమయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లెపాక సుమన్, బొంకూరి రంజిత్, మరికంటి అశోక్, రైతు కూలీలు తడక మల్ల నరసమ్మ, తడకమల్ల సంధ్య, బొంకూరి జయమ్మ, పద్మ, అనిత, సుజాత, సునీత, లక్ష్మమ్మ,సోమలక్ష్మి తదితరులు పాల్గొన్నారు .

# టీజేయూ ఆధ్వర్యంలో నారి శక్తి అవార్డు గ్రహీత జర్నలిస్ట్ చంద్రకళ రెడ్డికి ఘన సన్మానం



యాదాద్రి భువనగిరి జిల్లా జూలై.31,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ భువనగిరి పట్టణ కేంద్రంలోని ఎస్ వి హొటల్లో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా ఆధ్వర్యంలో నారీ శక్తి అవార్డు గ్రహీత,కంది శశిధర్ ఫౌండేషన్ చైర్మన్,టీజేయూ మహిళా విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి కంది చంద్రకళ వెంకట్ రాంరెడ్డి ఆత్మీయ సన్మాన సభ అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా టీజేయూ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా మాట్లాడుతూ కంది చంద్రకళ రెడ్డికి నారీ శక్తి అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ చైర్మన్ గా,టీజేయూ జిల్లా మహిళా విభాగం ప్రధాన కార్యదర్శిగా వారు చేస్తున్న సేవలు అమోఘం అని కొనియాడారు.వారికి టీజేయూ యాదాద్రి జిల్లా తరుపున శుభాకాంక్షలు తెలిపారు.నారీ శక్తి అవార్డుకి ఎంపిక కావడం అంత మాములు విషయం కాదు అని నాంచారి పేట గ్రామ ప్రజలు చేసుకున్న అదృష్టం అని అన్నారు.అక్కా అని పిలిస్తే నేను వున్నా అని భరోసా ఇస్తూ ఎంతో మందికి కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ ద్వారా నిత్యావసర వస్తువులు,బియ్యం,నగదును వారికి తోచినంత సాయం అందిస్తూ ప్రజల హృదయాలను చూరగొంటున్న కంది చంద్రకళ వెంకట్ రాంరెడ్డి దంపతులు ఆయా ఆరోగ్యాలతో సంతోషంగా ఉండాలని అన్నారు.నారీ శక్తి అవార్డు గ్రహీత కంది చంద్రకళ రెడ్డి మాట్లాడుతూ టీజేయూ ఆధ్వర్యంలో నాకు ఆత్మీయ సన్మాన సభ ఏర్పాటు చేసి సన్మానించిన టీజేయూ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా కి మరియు జిల్లా కమిటి సభ్యులకు,వివిధ మండలాల నుంచి విచ్చేసిన టీజేయూ ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న,జిల్లా కార్యదర్శి గుర్రాల నాగరాజు,జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లేష్,మహమ్మద్ యూసుఫ్,మొహమ్మద్ రహమాన్, జిల్లా కార్యవర్గ సభ్యులు దేవిరెడ్డి సత్తి రెడ్డి,మహేష్,పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు, ఆలేరు మండల అధ్యక్షులు వెంకటేశ్వర్లు,గుండాల మండల అధ్యక్షులు నరేష్,తుర్కపల్లి మండల అధ్యక్షులు బురాన్, ఆత్మకూరు గడ్డం నాగరాజు,మోటకొండూర్ మండల అధ్యక్షులు శ్రీనివాస్, రాజాపేట అధ్యక్షులు శ్రీనివాస్,అడ్డగూడూర్ మండల అధ్యక్షులు సుధాకర్,గుండాల మండలం కార్యదర్శి హరికృష్ణ,కార్యవర్గ సభ్యులు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## 100 అడుగుల జాతీయ జెండా స్థూపం పనులను పరిశీలించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

### ' నేను నా మిర్యాలగూడ" ఐక్యతకు ప్రతికగా...

### జాతీయ జెండా స్తూపం నిర్మాణం..

### శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి..



జనసముద్రం న్యూస్,మిర్యాలగూడ, జులై 31: స్థానిక ఎన్ఎస్పి క్యాంప్ గ్రౌండ్లో నిర్మిస్తున్న 100 అడుగుల జాతీయ జెండా స్తూపం నిర్మాణ పనులను శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పరిశీలించి పనులనువేగవంతం చేయాలని తెలిపారు. ఆగస్టు 15వ తేదీ న జరిగే 78వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా మిర్యాలగూడ నియోజకవర్గం ఐక్యతకు ప్రతీకగా ఈ జాతీయ జెండా ఆవిష్కరణ చేయడం జరుగుతుందని అన్నారు. అలాగే పాత జిమ్ ఏరియా ని పూర్తిగా తొలగించి కొత్తగా ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బి ఎల్ ఆర్ బ్రదర్స్, తదితరులు పాల్గొన్నారు.



## నివాళులర్పించిన ఘనీషాహీద్ ట్రస్ట్ సభ్యులు

దామరచర్ల మండలం.జులై 31.(జనసముద్రం న్యూస్):

దామరచర్ల మండల కేంద్రానికి చెందిన సందాల వెంకటేశ్వర్లు వారి మాతృమూర్తి ఆయన సందాల కాశమ్మ అనారోగ్య సమస్యలతో స్వర్గస్తులైనారు, వారి పార్థివదేహానికి ఘనీషాహిద్ సేవా సమితి ట్రస్ట్ చైర్మన్ షేక్ జానీపాషా,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ సదానందం మరియు కొమ్ము దాసు తో కలిసి వారి స్వగృహానికి వెళ్లి పూలమాలలు వేసి నివాళులర్పించారు,అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.వారి వెంట బైరం శ్రీను,పెరం బాబు,షేక్ వలి తదితరులు ఉన్నారు.



## బంజరు దొడ్డి లో నుండి పశువుల ను విడిపించుకొని పోవాలి

మంచిరియాల్ ప్రతినిధి జూలై 31 (జన సముద్ర)

మంచిర్యాల జిల్లా ,జన్నారం మండలం లోని పోనుకాల్ గ్రామపంచాయతీ ,లో గల బంజరు దొడ్డిలోని ,పశువులను అయా యజమానులు వెంటనే వచ్చి వాటికి జరిమానా గ ,1000 రూపాయలు ఒక్కో పశువుకు కట్టి విడిపించుకుని వెళ్ళాలి ,అనీ గ్రామపంచాయతీ ఈవో రాహుల్ సూచించారు ,బుధవారం కొంత మంది యజమానులు వచ్చిజరిమానా కట్టి పశువులను తీసుకెళ్లారు, మిగతా పశువులను కూడా తీసుకెళ్లాలి అని అన్నారు, తీసుక పోని యెడల పశువులను గోశాల కు తరలిస్తము అని ఈవో స్పష్టం చేశారు.



## జన్మదిన వేడుకలో పాల్గొన్న బొక్క జైపాల్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా జూలై.31,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల కేంద్రంలోని పిఆర్జి ఫంక్షన్ హాల్లో రాఘవపురం బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు జక్కి వెంకటేష్ మనవరాలు మొదటి జన్మదిన వేడుకకు హాజరైన బీబీనగర్ మండల మాజీ రైతు బంధు సమితి కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి చిన్నారిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపినారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు,రాఘవపురం నాయకులు పాల్గొన్నారు.



## తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకునే

కూకట్ పల్లి ప్రతినిధి, జనసముద్రం జూలై 31ఆషాడమాసం బోనాల పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ పీజేఆర్ నగర్ కాలనీలో యూత్ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తొట్టెల మరియు పలహారా బండి ఊరేగింపు కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి.జగదీశ్వర్ గౌడ్ , స్థానిక డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ , నియోజకవర్గ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు హాజరై ఊరేగింపు వేడుకలను ప్రారంభించడం జరిగింది. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు తన సొంత నిధులతో పుస్తకాలు, పెన్నులు, బ్యాగ్ కిట్లను అందించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్ పల్లి ప్రతినిధి జనసముద్రం జులై 31 కూకట్ పల్లి నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నవిద్యార్థులకు తన సొంత నిధులతో గత సంవత్సరం పుస్తకాలు, పెన్నులు, బ్యాగ్ కిట్లను అందించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఈ సంవత్సరం కూడా అదే విధంగా బ్యాగు కిట్లను అందిస్తున్నారు. ఈ సందర్భంగా బుధవారం బాలనగర్ లోని రాజీవ్ గాంధీ నగర్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు 170 మంది విద్యార్థులకు బ్యాగ్ కిట్లు అందించారు.ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి, ఖాజా , అబ్దుల్ అజీజ్, ఎం.కె. నరేష్ మరియు స్కూల్ హెడ్ మాస్టర్ తదితరులు పాల్గున్నారు.



## బంజరు దొడ్డిలో వేసిన పశువులను జరిమానా చెల్లించి తీసుకువెళ్లాలి .ఈవో రాహుల్

జన్నారం మండల రిపోర్టర్ జన సముద్రం న్యూస్ జులై 31

మంచిర్యాల జిల్లా జన్నారం మండలం పొనకల్ గ్రామపంచాయతీ కార్యాలయం సమీపంలో ఉన్న బంజరు దొడ్డిలో వేసిన పశువులను వాటి యజమానులు జరిమానా జ చెల్లించి తీసుకొని వెళ్లాలని ఈవో రాహుల్ సూచించారు .బుధవారం కొంతమంది యజమానులు అక్కడికి వచ్చి ఒక్కొక్క పశువుకు వెయ్యి రూపాయల చొప్పున జరిమానా చెల్లించి వాటిని తీసుకువెళ్లారు.మిగిలిన పశువులను కూడా జరిమానా చెల్లించి, తీసుకొని వెళ్లాలని లేని పక్షంలో గోశాలకు తరలిస్తామని ఈవో స్పష్టం చేశారు.



## చేనేత రంగాన్ని,చేనేత కార్మికులను ప్రభుత్వమే ఆదుకోవాలి - బట్టుపల్లి అనురాధ (ఐద్వా జిల్లా కార్యదర్శి)

యాదాద్రి భువనగిరి జిల్లా జూలై.31,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరి:–రాష్ట్ర ప్రభుత్వం చేనేతరంగాన్ని చేనేత కార్మికులను ఆదుకొని చేనేత కార్మికులకు ఉపాధి కల్పించాలని ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ అన్నారు.బుధవారం పత్రిక మిత్రుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం బతుకమ్మ చీరల పేరుతో నాసిరకం చీరలను మహిళలకు ఇచ్చారని సిరిసిల్ల,పోచంపల్లి చేనేత కార్మికుల పొట్ట కొట్టే విధంగా బతుకమ్మ చీరలు తీసేసి వారికి అన్యాయం చేయాలని చూస్తుందని వారన్నారు.బతుకమ్మ చీరలు రద్దు చేయడం వల్ల వేల మంది చేనేత కార్మికులు ఉపాధి కోల్పోయి రోడ్డున పడే అవకాశాలు ఉన్నాయని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం దీనిపై పునరాలోచించి కార్మికులకు ఉపాధి కల్పించి యధావిధిగా బతుకమ్మ చీరలను పంపిణీ చేయాలని అన్నారు.

# నిబంధనల ప్రకారం ఇసుక రవాణా జరగాలి...... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

## అక్రమ ఇసుక రవాణా జరిమానా పెంపు



జనసముద్రం : జూలై 31( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )జిల్లాలో ప్రభుత్వ నిబంధనలు అనుసరించి మాత్రమే ఇసుక రవాణా జరిగే విధంగా అధికారులు పకడ్బందీ పర్యవేక్షణ ఉంచాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇసుక రవాణ పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్,డిసిపి ఎం.చేతన లతో కలిసి సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి సాండ్ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పెద్దపెల్లి జిల్లాలోని 18 ఇసుక రీచ్ లను ఎన్.జి.టి మే 31,2024న ఇచ్చిన ఆదేశాల మేరకు మూసి వేయడం జరిగిందని అన్నారు. నీటిపారుదల శాఖ పరిధిలోని పనులు కొనసాగించేందుకు కేటాయించిన ఇసుక రీచ్ నుంచి ఇప్పటివరకు తరలించిన ఇసుక, పనుల నిర్వహణకు అవసరమైన ఇసుక వివరాలతో కూడిన నివేదిక అందిస్తే నీటిపారుదల శాఖ పనులకు ఇసుక కేటాయింపు పై నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని అన్నారు. మన జిల్లాలోని ఖమ్మంపల్లి ఇసుక రీచ్ వారం రోజులలో ప్రారంభమయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. అక్రమ ఇసుక రవాణా నిర్వహిస్తూ పట్టుబడిన ట్రాక్టర్ లకు విధించే జరిమానాలను 5 వేల రూపాయల నుంచి 25 వేల రూపాయలకు, లారీలకు విధించే జరిమానాన్ని 50 వేల రూపాయల నుంచి లక్ష రూపాయలకు పెంచుతూ జిల్లా స్థాయి సాండ్ కమిటీ సమావేశం నిర్ణయం తీసుకుందని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం సీనియర్ సిటిజన్స్ చట్టం అమలుకు సంబంధించి కలెక్టర్ అధికారులతో చర్చించారు.వృద్ధాప్యంలో తమ సంరక్షణ చూడటం లేదంటూ వృద్దులు అందజేస్తున్న ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, తహసిల్దారులు, పోలీస్ అధికారులు సంయుక్తంగా కేసులను పరిశీలించి చట్ట ప్రకారం వృద్ధాప్యంలోని తల్లిదండ్రులకు మెయింటేనెన్స్ ఇప్పించాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో మైనింగ్ అధికారి అసిస్టెంట్ డైరెక్టర్ పి.శ్రీనివాస్, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, ఎసిపి లు, మైనింగ్ కార్యాలయ సిబ్బంది, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందేదెప్పుడు

## ఆకులు పట్టుకొని వినూత్న నిరసన చేసిన ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి వీరన్న నాయక్..




దామరచర్ల మండలం.జులై 31.(జనసముద్రం న్యూస్):భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ దామరచర్ల మండల కమిటీ ఆధ్వర్యంలో బోత్తలపాలెం ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పతాకాన్ని అమలు చేయాలనీ ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి వీరన్న నాయక్ మధ్యాహ్నం భోజన సమయంలో ఆకులు పట్టుకుని ఆదర్శ పాఠశాల ముందు విన్నుతన నిరసన చేశారు,అనంతరం మాట్లాడుతూ పాఠశాల విద్యారంగంలో ఖాళీలు భర్తీ,మధ్యాహ్న భోజన నిధులు,నూతన భవనాలు,లైబ్రరీ ,ముత్రశాలలు, మౌళిక సదుపాయాలు కల్పించాలని అలాగే రాష్ట్రంలో పేద మధ్యతరగతి విద్యార్థుల వుండే సంక్షేమ హాస్టల్ లలో విద్యార్థులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్ కాస్మెటిక్ చార్జీలు పెంచుతున్నామని పత్రిక ప్రకటనలు ఇచ్చి జివో విడుదల చేయక పోవడం బాధాకరమని.ఈ ప్రభుత్వం అయిన పేద మధ్యతరగతి విద్యార్థుల తరపున ఆలోచించి తక్షణమే మెస్ కాస్మెటిక్ చార్జీలు పెంచాలని అన్నారు,పెండింగ్లో వున్నా స్కాలర్ షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని మార్పు రావాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని చెప్పిన ఈ రాష్ట్ర ప్రభుత్వం గద్దెనెక్కిన తర్వాత రాష్ట్రంలో విద్యార్థుల పైన పక్షపాతం చూపిస్తున్న వైఖరి సరికాదని అదేవిధంగా గత ప్రభుత్వ విద్యార్థుల పట్ల పక్షపాతం చూపించినందుకే ఆ ప్రభుత్వాన్ని గద్ద దించడం జరిగిందని మండిపడ్డారు,ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులు పేద మధ్యతరగతి కుటుంబాలు బడుగు బలహీన వర్గాలకు చెందిన ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ నిరుపేద కుటుంబాల నుంచి వచ్చే విద్యార్థులు ఉంటారు కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం వారి పైన దృష్టి సారించాలని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించిన రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులకు మాత్రం అధిక చార్జీలతో బస్సు పాసులు ఇవ్వడం హేయమైన చర్యని అన్నారు,వెంటనే ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు ఉచిత బస్సు ఇవ్వాలని డిమాండ్ చేశారు,లేని పక్షంలో నల్లగొండ జిల్లా వ్యాప్తంగా బలమైన ఉద్యమాలు, రాస్తారోకోలు, ధర్నాలు, ఆమరణ నిరాహార దీక్షలు చేస్తామని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో నరసింహ,డి కోటేష్,శ్రీను, అజయ్, రాహుల్,రాజేష్, అన్వేష్, రోహిత్, కావేరి, లల్లి, చందన తదితరులు పాల్గొన్నారు.



## ఎలాంటి పోషకాలు లేని అల్పాహా రం విద్యార్థులకు పెడుతున్నారా..?: ఎమ్మెల్యే బిఎల్ఆర్

**ఎం జె పి టి బి సి వెల్ఫేర్ బాలికల పాఠశాలను ఎం ఈ ఓ తో కలిసి సందర్శన**

**హాస్టల్ సిబ్బంది, ప్రిన్సిపాల్ పైఎమ్మెల్యే ఆగ్రహం.**

**హాస్టల్లో మీకు ఎలాంటి సమస్యలు ఉన్నా నాకు ఫోన్ చేయండి.**

**నేను అప్పుడేనా, ఇప్పుడైనా, ఎప్పుడైనా సామాజిక కార్యకర్తని..**


**శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి..**

జనసముద్రం న్యూస్,మిర్యాలగూడ, జులై31:శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఎంఈఓ తో కలిసి మిర్యాలగూడ మండలంలోని శ్రీనివాస్ నగర్ నందుగల ఎం జె పి టి బి సి వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ హాస్టల్ లోని ఉదయం అల్పాహారం చూసి నాణ్యత లేకుండా ఎలాంటి పోషకాలు లేని ఇలాంటి అల్పాహారం విద్యార్థులకు పెడుతున్నారా అంటూ హాస్టల్ సిబ్బందిపై, ప్రిన్సిపాల్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రతిరోజూ ఉదయం పెట్టే అల్పాహారం లిస్ట్, ఈరోజు అల్పాహారంలో ఉపయోగించిన వస్తువుల లిస్ట్ వెంటనే నాకు వివరణ ఇవ్వాలని సూచించారు అనంతరం హాస్టల్ పరిసరాలు తిరిగి విద్యార్థులతో మాట్లాడారు. మీరు మంచి విద్యను నేర్చుకొని మీ తల్లి తండ్రులు గర్వపడే విధంగా అభివృద్ధి చెందాలని అన్నారు. నేను రాజకీయాలు చేయడానికి వచ్చిన రాజకీయ నాయకుణ్ణి కాదు.. నేను అప్పుడైన, ఇప్పుడైన, ఎప్పుడైన ఒక సామాజిక కార్యకర్తని మాత్రమేఅన్నారు. విద్యార్థులు ఎలాంటి సమస్యలు ఉన్నా నాకు నేరుగా ఫోన్ చేసి చెప్పవచ్చని భరోసా ఇచ్చారు..అలాగే ఆడపిల్ల చదువు ఇంటికి వెలుగు అంటారు అదే విధంగా మీరు చదువుకొని ఎన్నో కుటుంబాల్లో వెలుగు నింపేలా ఆదర్శ వంతంగా మారాలని అన్నారు.



## నూతన లైట్లు ఏర్పాటు చేసిన కౌన్సిలర్ పచ్చల హేమలత జగన్

జనసముద్రం జిల్లా ప్రతినిధి:-ంయాదాద్రి భువనగిరి పట్టణ కేంద్రంలో స్థానిక కౌన్సిలర్ పచ్చుల హేమలత జగన్ 20వ వార్డులో ఎలక్ట్రికల్ సమస్యలపై వార్డు పర్యట చేసిన ఎలక్ట్రికల్ డి ఈ . అవసరమున్న చోట కొత్తపోల్లను , ఐరన్ పోల్ను తీసివేయాలని అధికారులకు సూచనలు ఇవ్వడం జరిగింది.ప్రమాదకరంగా ఉన్న పోళ్లను తీసివేసి కొత్త పోల్ దగ్గరుండి వేయించిన ఎలక్ట్రికల్ డి ఈ మరియు ఏఈ గారికి మా వార్డు ప్రజల తరపున మా తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామ.



## కురవి మండలం లో సమీకృత రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేయాలి.

### నల్లు సుధాకర్ రెడ్డి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి

జనసముద్రం జులై 31 ( డోర్నకల్ డివిజన్) కొరివి మండలం అయ్యగారిపల్లి గ్రామంలో సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వ విప్, శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్ గారికి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి వినతి పత్రం అందజేశారు. తెలంగాణ శాసనసభ సమావేశాల సందర్భంగా ప్రభుత్వ విప్ డోర్నకల్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్ గారిని నల్లు సుధాకర్ రెడ్డి కలిసి నియోజకవర్గానికి ఒకటి చొప్పున సమీకృత రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేయాలన్న రాష్ట్ర ప్రభుత్వా నిర్ణయానికి అనుగుణంగా మన నియోజకవర్గానికి చెందిన పాఠశాలలను అయ్యగారి పల్లి గ్రామంలో నేషనల్ హైవే పక్కన దాదాపు 30 ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నందున, డోర్నకల్ మరిపెడ సీరోల్ చిన్న గూడూరు మండలాలకు కూడలిగా,నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటుంది కాబట్టి ఈ ప్రాంతంలో ఏర్పాటు చేయడానికి చొరవ చూపాలని వారికి వినతి పత్రం అందజేయడం జరిగినది. సరైన వర్షాలు లేక ఈ ప్రాంతంలో చెరువులు కుంటలలో నీరు రానందున వెంటనే ఎస్సారెస్పీ జలాలచే చెరువులు కుంటలు నింపడానికి సంబంధిత మంత్రితో మాట్లాడాలని కోరారు ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ త్వరలో స్థల పరిశీలన చేసి ఏర్పాటుకు కృషి చేద్దామని హామీ ఇచ్చారు.




## వీధి వ్యాపారులు మహిళా సంఘం సభ్యులతో సమావేశం ఏర్పాటు

జనసముద్రం జిల్లా ప్రతినిధి:

చౌటుప్పల్ పట్టణ పురపాలక సంఘ కార్యలయంలో మున్సిపల్ చైర్మన్ శ్రీ వెన్ రెడ్డి రాజు వీది వ్యాపారులకు మరియు మహిళా సంఘ సభ్యులకు సమావేశం ఏర్పాటు చేయడమైనది. ఇట్టి సమావేశములో చైర్మన్ మాట్లాడుతూ మహిళా సంఘాల సభ్యులకు ఇందిరా మహిళా శక్తి పథకం క్రింద వ్యక్తిగత సబ్యురాలికి మరియు సంఘంలోని అయిదుగు లేదా అరుగురు కలిసి వ్యాపారం పెట్టుటకు బ్యాంకు నుండి రుణాలు ఇప్పించి వారు సొంతంగా వ్యాపారం చేసుకునుటకు ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు అందిస్తామని ఈ సందర్భంగా తెలియజేసినారు. మరియు 1500 వందల మంది చిరు వ్యాపారులకి బ్యాంకుల నుండి తక్కువ వడ్డీకి రుణాలు ఇప్పించడం మరియు వీరికి ప్రభుత్వాల నుండి అన్నీ పథకాలు వర్తించుటకు కావల్సిన ఫ్యామిలి ప్రొఫైల్ సర్వే కూడా చేయించినందుకు వారు సంతోషంగా ఉండాలని ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ఎన్,వేంకటేశ్వర నాయక్, వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, మేనేజర్ లింగయ్య, టౌన్ మిషన్ కొ ఆర్డినేటర్ బి కవిత, రిసోర్స్ పర్సన్ మరియు మహిళా సంఘ సబ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ మార్కండేయ స్వామి దేవాలయ నూతన చైర్మన్ గా సీతా నారాయణ

యాదాద్రి భువనగిరి జిల్లా జూలై. 31,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భూదాన్ పోచంపల్లి లోని శ్రీ మార్కండేయ స్వామి దేవాలయం చైర్మన్ గా సీతా నారాయణను ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా భరత ఆంజనేయులు,ప్రధాన కార్యదర్శిగా అంకం యాదగిరి,కోశాధికారిగా ఇంజమూరి యాదగిరిని ఎన్నుకున్నారు.



## రాష్ట్ర రవాణా శాఖ మంత్రి నియోజకవర్గంలో రాజధానికి వెళ్లే బస్సులు ఆగడం లేదు



ఎల్కతుర్తి జులై 31 జన సముద్రం న్యూస్

ఎల్కతుర్తి మండల కేంద్రం నుండి పలు గ్రామాల ప్రయాణికులు ఉదయము 5 గంటల నుండి సాయంకాలం 11 నుండి 12 గంటల వరకు ప్రయాణం చేస్తూనే ఉంటారు ఈ ఎల్కతుర్తి బస్టాండ్ మూడు జిల్లాల కూడలిలో ఉండి అయినా కానీ ఈ రవాణా శాఖ మంత్రి నియోజక వర్గంలో ఉన్న బస్టాండు హైదరాబాదుకు వెళ్లే బస్సులు కానీ హుజురాబాద్ డిపో బస్సులు కానీ ఆగడం లేదు దాని వల్ల ప్రయాణికులు హనుమకొండ నుండి 30 రూపాయల టికెట్ ఉండగా 70 రూపాయలు కానీ వంద రూపాయలు కానీ చెల్లించి రావలసి వస్తుందని ప్రయాణికులు లబోదిబో అంటున్నారు హుజురాబాద్ కానీ కరీంనగర్ కానీ టికెట్ చెల్లించి రావడం జరుగుతుంది హాస్పటల్ కు వెళ్లే ప్రయాణికులకు కూలి పనులకు వెళ్లే ప్రయాణికులకు చాలా ఇబ్బందులు అవుతున్నాయని ఇప్పటికైనా మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవ తీసుకొని అప్పటి హుజురాబాద్ డిఎం ఎసిబి వలలో చిక్కక ముందు ప్రతి బస్సు ఇక్కడ ఆగేవని ఇప్పుడు ఆగకుండా డిఎం చేసి వెళ్ళాడని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు ఇప్పటికైనా మంత్రి చొరవ తీసుకొని ఆర్ఎం కైనా డిఎం కైనా చెప్పి ఈ రోడ్డు నుండి వెళ్లే ప్రతి బస్సు బస్టాండు లోపలికి వెళ్లేటట్టుగా చూడాలని అలాగే హుజురాబాద్ డిపో నుండి హైదరాబాదుకు వెళ్లే బస్సులు ఎల్కతుర్తి లో ఆపించాలని ఎల్కతుర్తి మండల ప్రయాణికులు వేడుకుంటున్నారు



## బ్యాంక్ అఫ్ ఇండియా ప్రారంభించిన శ్రీవాస్తావ్

జనసముద్రం జిల్లా ప్రతినిధి:ఃభువనగిరి పట్టణంలో ని స్థానిక మీనా నగర్ శిల్ప హెూటల్ ఎదురుగా నూతన బ్యాంక్ ను ప్రారంభించిన ఎఫ్ జి ఎం ఓ జనరల్ మేనేజర్ మనోజ్ కుమార్ శ్రీవాస్తావ్ మరియు రాష్ట్ర జోనల్ మేనేజర్ శిభ ప్రసాద్ బిస్వాల్ ముఖ్య అతిగా పాల్గున్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడు తు రాష్ట్ర%శీ% లో ఇప్పటి వరుకు 69 బ్రాంచ్ అని తెలిపారు ఈ బ్యాంక్ అందర్ గవర్నమెంట్ అని తెలిపారు ఈ బ్యాంక్ లో అన్నీ రకాల సేవలు అందించడం జరుగుతుంది అని తెలిపారు మరియు సామాన్య ప్రజల కు అందుబాటులో ఉండే విదంగా ఈ బ్యాంక్ ఉంటుంది అని తెలిపారు ఈ కార్యక్రమం లో నాగేశ్వర్ రావు జనరల్ సెక్రటరీ. నిరంజన్ జనరల్ సెక్రటరీ. సుధాకర్.భువనగిరి బ్యాంక్ మేనేజర్ మహేష్. తదితరులు పాల్గున్నారు.



## వ్యవసాయ బావులు వద్ద మోటర్లు ఎత్తుకు వెళ్ళిన దుండగులను పట్టుకున్న ఎల్కతుర్తి పోలీసులు

ఎల్కతుర్తి జులై 31 జన సముద్రం న్యూస్హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలో గత రెండు నెలల నుండి సూరారం దండేపల్లి కోతుల నడుమ వల్భాపూర్ గ్రామాలకు చెందిన ఎస్సారెస్పీ కెనాల్ ఆనుకొని ఉన్న రైతుల పొలాల వద్ద నుండి మోటర్లు ఎత్తుకు వెళ్ళిన 8 మంది దుండగులను ఎల్కతుర్తి సర్కిల్ పోలీస్ సి సి ఎస్ పర్యవేక్షణలో వారి వద్ద నుండి 2,70,000 విలువగల 9 మోటార్లను పట్టుకోవడం జరిగింది వారు ఎల్కతుర్తి వల్లభాపూర్ సూరారం కోతుల నడుమ గ్రామస్తులుగా గుర్తించారు వారు తాగుడుకు బానిసై జల్సాలకు అలవాటు పడి దొంగతనాలకు పాల్పడినట్లు పోలీసులు తెలియజేశారు ఎనిమిది మందిని అరెస్టు చేసి రిమాండ్ తరలిస్తున్నట్లు సిఐ ప్రవీణ్ కుమార్ ఎస్సై రాజ్ కుమార్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ సీఐ ప్రవీణ్ కుమార్ ఎస్సై రాజ్ కుమార్ సిసిఎస్ సిఐ అబ్బాయా ఎస్సై ఎం రాజు హెడ్ కానిస్టేబుల్ సాంబశివయ్య కానిస్టేబుల్ ఈ నరసింహులు కానిస్టేబుల్ బక్కయ్య సోమేశ్ నాయక్ కృష్ణమోహన్ వీరస్వామి అక్బర్ తదితరులు ఉన్నారు ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాలలో 25 నుండి 50 సీసీ కెమెరాల ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వలన గ్రామాలలో నేరాలను తగ్గించవచ్చని యువకులు కూడా మాదక ద్రవ్యాలకు గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని తెలియజేశారు

# పోలీసుల అదుపులో ఎర్రచందనం స్మగ్లర్, వైఎస్సార్సీపీ ఎంపీపీ బాబుల్‌రెడ్డి

**ఎర్రచందనం స్మగ్లర్ గంగిరెడ్డి కి స్వయాన మామ ఈ బాబుల్ రెడ్డి.....!! గంగిరెడ్డి కి.. స్వయానా బాబుల్ రెడ్డి అక్క మొగుడు( బావ)**

**ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖ వారు పట్టుకున్న వేల టన్నులు.. ఎర్ర చందనం లెక్కలు లేకుండా బయటి దేశాలకు తోలిన దిట్టలు ఈ (పెద్దరెడ్డి మరియు గంగిరెడ్డి అండ్ కో)**






అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ జూలై 31 జన సముద్రం న్యూస్ అన్నమయ్య జిల్లా పుల్లంపేట మండలానికి చెందిన వైఎస్సార్సీపీ నేత ఎర్రచందన స్మగ్లర్ బాబుల్ రెడ్డిని టాస్క్ ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పుల్లంపేట ఎంపీపీగా ఉన్న బాబుల్ రెడ్డిని చాపాడు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. గతంలో అనేక సార్లు ఎర్రచందనం కేసులో అరెస్ట్ అయిన బాబుల్ రెడ్డి వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో బయట తిరిగాడు. గతంలో నమోదైన ఎర్రచందనం కేసులో నిందితుడిగా ఉన్న బాబుల్ రెడ్డిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నారు. ఈయన పుల్లంపేటకు చెందిన అంతర్జాతీయ ఎర్రచందనం స్మగ్లర్ కొల్లం గంగిరెడ్డికి అల్లుడు మరియు గంగిరెడ్డి సొంత అక్కని చేసుకున్న బావ వీళ్ళిద్దరి మధ్య బావబామ్మర్ది మరియు మామ అల్లుడు బంధం ఉంది.. గత ఐదేళ్లు భారీగా ఎర్రచందనాన్ని ఇతర ప్రాంతాలకు తరలించినట్లు బాబుల్ రెడ్డిపైన ఆరోపణలు ఉన్నాయి.అంతేగాక చైనా, సింగపూర్, సౌదీ అరేబియా మరియు మొదలగు దేశాల ఎర్రసందనం స్మగ్లర్లతో లావాదేవీలు....!! అనేక సంవత్సరాలుగా జరుగుతూ ఉండడం.. అంతేగాక ఈ మధ్యన పెద్దరెడ్డి రామచంద్రారెడ్డి తనయుడు రాజంపేట ఎంపీ మితిన్ రెడ్డి బంగ్లాదేశ్ లో దొరికిన ఎర్రసందనం వీళ్ళ పేర్లుతొ అక్కడ గవర్నమెంట్ బయట పెట్టడం అందరికీ తెలిసిన విషయమే... కనుక ఆంధ్ర రాష్ట్రంలో స్మగ్లర్లు వద్ద దొరికినటువంటి ఎర్ర సందనం గవర్నమెంట్ కు సంబంధం లేకుండా బయటి దేశాలకు దాటించడంలో వైసీపీలో చాలామంది హస్తము ఉన్నట్లుగా అనేకమంది విశ్లేషకులు ప్రజలు అక్కడక్కడ చెప్పుకొను చున్నారు అని వినికిడి ఇటువంటి వారిని రాష్ట్ర ప్రభుత్వాలు మరియు సెంట్రల్ గవర్నమెంట్ చర్యలు తీసుకుని మరి ఒకరు ఇటువంటి స్మగ్లింగ్ చెయ్యాలన్నా వాటి పేరు విన్నా బాడీలో శివరింగ్ రావాలి... అటువంటి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రాధేయ పడుతున్న దేశభక్తుడు. స్వతంత్ర సమరయోధుడు, మరియు విశ్లేషకులు, ప్రజలు, చెప్పుకొస్తున్నారు...అంతేగాక రాజంపేట రైల్వే కోడూర్ పుల్లంపేట ఓబులవారిపల్లి చిట్వేలి మండలాల్లో ఉన్నటువంటి ఎర్ర చందనం స్మగ్లర్లని త్వరలోనే పట్టుకుంటామని చెప్పడం జరిగినది.. ఇక ఈ స్మగ్లర్ పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకోవడానికి కూడా ఊహలకే అందడం లేదు అంటున్నా ప్రజలు..

# కేంద్ర బడ్జెట్ కాపీలను దగ్ధం చేస్తున్న ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు

జనసముద్రం న్యూస్. పాచిపెంట మండలం. తేదీ : 31 జులై 2024. వ్యవసాయ రంగానికి తీవ్రంగా నష్టం చేసే కేంద్ర బడ్జెట్ కు వ్యతిరేకంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు మాదిరెడ్డి తిరుపతి నాయుడు,బోను గౌరు నాయుడు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేస్తూ బడ్జెట్ కాపీని దగ్ధం చేయడం జరిగింది. రాష్ట్ర రైతు సంఘం పిలుపుమేరకు పాచిపెంట మండల కేంద్రంలో నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి తీవ్రంగా నష్టం చేసే బడ్జెట్ ప్రతిపాదనలు ఉన్నాయని అధ్యక్ష, కార్యదర్శులు మాదిరెడ్డి తిరుపతి నాయుడు, బోను గౌడ్ నాయుడు అన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాల కేటాయింపుల్లో కనీస మద్దతు ధర కల్పించి పంటలను కొనుగోలు చేసే చర్యలు లేవని మండిపడ్డారు. ఉపాధి హామీ,పీఎం కిసాన్, పీఎం పసల్ బీమా యోజన పథకాలకు మధ్యంతర బడ్జెట్లో కేటాయించిన దానికంటే ఎక్కువ కేటాయింపులు ప్రకటించలేదని తెలిపారు.ప్రభుత్వం వ్యవసాయ పరిశోధన కేంద్రాలకు మేయర్,రంజాన్ వంటి గుత్తాధిపతి సంస్థలకు అవకాశం కల్పిస్తూ బడ్జెట్లో ఆర్థిక మంత్రి ప్రకటనలు చేశారని ధ్వజమెత్తారు. దేశంలోని వ్యవసాయ పరిశోధనలను ప్రైవేటు సంస్థలకు అప్పగించడం ఆమోదయోగ్యం కాదని కార్పోరేట్లు వారి ఏజెంట్లు కు మోసాలకు సులభతరం చేసేందుకు ఆరు కోట్ల మంది రైతులు వారి భూమిని కేంద్రీకృతం డిజిటల్ సిస్టంలో నమోదు చేయాలని ప్రతిపాదనలు ఉందని ఆరోపించారు. కేంద్రంలో బి.జె.పి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ను రైతులందరూ తీవ్రంగా వ్యతిరేకించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వారికి మద్దతుగా సి.ఐ.టి.యు నాయకులు కోరాడ ఈశ్వరరావు మాట్లాడుతూ వ్యవసాయ బడ్జెట్ కేటాయింపుల్లో భాగంగా 24 వేల కోట్ల రూపాయల తగ్గించారని,గ్యాస్ సబ్సిడీలు తగ్గించారని మద్దతు ధర ఊసు



లేకపోవడం వ్యవసాయ రంగాన్ని వదిలి రైతు దివాలా తీసే పద్ధతిగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ ఉందని ఇప్పటికైనా దేశానికి అన్నం పెట్టే రైతు పట్ల చిత్తశుద్ధితో బడ్జెట్ కేటాయింపులు ఉండాలని,వ్యవసాయ రంగాన్ని ఆదుకోవాలని కౌలు రైతులకు ప్రత్యేకంగా గుర్తించాలని వారికి రుణ సౌకర్యం కల్పించాలని, రైతు పండించిన పంటకి గిట్టుబాటు ధర కల్పించే చట్టం పార్లమెంటులో చేయాలని,స్వాములదని కమిటీ సిఫార్సులు అమలు చేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతు ప్రతినిధులు ఎం. ఆదినారాయణ,లంఖ్యాన రామ్మూర్తి, రఘుపాత్రుని రామ్మూర్తి నాయుడు,పైల అప్పన్న, శిడగాన తదితరులు పాల్గొన్నారు.

# యార్లగడ్డ చొరవ తో మల్లవల్లి పారిశ్రామిక వాడకు మహర్దశ

జనసముద్రం న్యూస్ గన్నవరం ప్రతినిధి. జులై.31. గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు చొరవ తో మల్లవల్లి పారిశ్రామిక వాడకు మహర్దశ పట్టనుంది. ఎమ్మెల్యేగా విజయం సాధించిన వెంటనే ఆయన మలవల్లి పారిశ్రామికవాడ లో పూర్తిస్థాయి పరిశ్రమ ల ఏర్పాటుకు కార్యాచరణ చేపట్టారు. ఇందులో భాగంగా రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, ఏపీఐఐసీ అధికారులతో మల్లవల్లి పారిశ్రామికవాడలో పర్యటించి పారిశ్రామికవేత్తల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. అనంతరం పారిశ్రామికవాడలోని సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కరించి పరిశ్రమలు ఏర్పాటుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. మల్లవల్లి పారిశ్రామికవాడలో భూములు పొందిన పారిశ్రామికవేత్తలతో పలు దఫాలు సమావేశమై మల్లవల్లి లో పరిశ్రమ లు ఏర్పాటు చేయాలని కోరారు. హైదరాబాద్ బొల్లారంలోని పారిశ్రామికవేత్తలతోనూ సమావేశమై న యార్లగడ్డ గన్నవరం నియోజకవర్గంలో పరిశ్రమలు ఏర్పాటు కు ముందుకు రావాలని పూర్తిస్థాయిలో ప్రభుత్వం



సహకరిస్తుందని వారికి హామీ ఇచ్చారు. పారిశ్రామికవాడ అభివృద్ధి కి యార్లగడ్డ చేస్తున్న ప్రయత్నాలు సఫలీకృతమయి పరిశ్రమ ల ఏర్పాటుకు మార్గం సుగమంఅవుతుంది. యార్లగడ్డ విజ్ఞప్తి మేరకు స్పందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బుధవారం పరిశ్రమల శాఖా మంత్రి టీజీ భరత్, ఏపీఐఐసీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పరిశ్రమల స్థాపన కోసం గతం లో భూముల పొందిన పారిశ్రామికవేత్తలను తిరిగి వచ్చి పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు ఆహ్వానించాలని మల్లవల్లి పారిశ్రామికవాడలో భూముల ధరలు తగ్గిస్తామని ఆయన హామీ ఇచ్చారు. మల్లవల్లితోపాటు రాష్ట్ర వ్యాప్తంగా మరో నాలుగు ప్రాంతాల్లో పారిశ్రామికవాడలు ఏర్పాటు చేయాలని అధికారులు ఆదేశించారు. పారిశ్రామిక వేత్తలకు ప్రభుత్వం అండగా ఉంటుందని సియం ప్రకటించారు. మల్లవల్లి పారిశ్రామిక వాడలోని సమస్యలపై స్పందించిన ముఖ్యమంత్రి కి ఈ సందర్భంగా యార్లగడ్డ వెంకట్రావు ధన్యవాదాలు తెలిపారు.




## ఏఐటియుసి జాతీయ సమితి సమావేశాలను జయప్రదం చేయండి - వెలుగూరి రాధాకృష్ణమూర్తి

జనసముద్రంన్యూస్, జులై 31, కొత్తపేట.

స్థానిక కొత్తపేటలోని ఎఐటియుసి కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్న కార్మికులు, రైతుల సమస్యలు తీరడం లేదని, కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్లో ప్రజలపై భారాలు మోపుతూ బడా కార్పొరేట్ సంస్థలకు రాయితీలను ప్రకటించిందని చాలా స్పష్టంగా ఇది ప్రజల ప్రభుత్వం కాదని గుజరాత్ వ్యాపారస్తుల ప్రభుత్వ%శీ% అని వారన్నారు. కార్మికులకు శాపంగా మారిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని వారు డిమాండ్ చేసారు. ఏఐటియుసి గుంటూరు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకిటి అరుణ్ కుమార్, మేడా హనుమంతరావు మాట్లాడుతూ ఏఐటీయూసీ జాతీయ సమితి సమావేశాలు సెప్టెంబర్ 1,2,3 తేదీలలో విశాఖపట్నం నగరంలో పెద్ద ఎత్తున జరుగుతున్నాయని 3వ తేదీ వేలాది మంది కార్మికుల మహాప్రదర్శన, బహిరంగ సభ జరగబోతున్నదని గుంటూరు జిల్లా కార్మిక వర్గం ఈ ర్యాలీ, బహిరంగ సభలలో పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు ఈ సమావేశంలో జిల్లా కోశాధికారి పుప్పాల సత్యనారాయణ,ఉపాధ్యక్షులు రావుల అంజిబాబు, మంగా శ్రీనివాసరావు పాల్గొన్నారు.అభినందనలతో,ఆకీటీ అరుణ్ కుమార్,జిల్లా అధ్యక్షులు,గుంటూరు జిల్లా సమితి.



## మాచర్లలో ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో నడుస్తున్న అన్నా క్యాంటీన్ 34వ రోజుకు చేరిన అన్నదానం

జనసముద్రంన్యూస్, జులై 31, మాచర్ల.మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మారెడ్డి ఆదేశాలమేరకు మాచర్ల పట్టణంలో ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ లో అన్నదాన కార్యక్రమం బుధవారం నాటికి 34వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా నిర్వాహకులు సూరే యలమంద మాట్లాడుతూ... నిరుపేదలకు అన్న క్యాంటీన్లో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతిరోజు 350 మందికి అన్నదాన కార్యక్రమం చేపట్టినట్లు వివరించారు. ఒక రోజుకి 15,116రూ.లు చొప్పున ఆర్యవైశ్య వ్యాపారులు చెల్లిస్తున్నారని , ఈ కార్యక్రమానికి సహకరిస్తున్న ప్రతి ఒక్క ఆర్యవైశ్యులకు పేరు పేరునా యల్లమంద కృతజ్ఞతలు తెలిపారు. మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ రంగా సత్యనారాయణ సతీమణి రంగాలక్ష్మి జ్ఞాపకార్థం బుధవారం అన్నా క్యాంటీన్లో అన్నదాన కార్యక్రమాన్ని రంగా సత్యనారాయణ ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ అన్ని దానాలలో కెల్లా అన్నదానం గొప్పదని అన్నారు. ప్రతి ఒక్క ఆర్య వైశ్యులు అన్నదాన కార్యక్రమానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చీదెళ్ళ ఆంజనేయులు, విడేల రామకృష్ణ, దార్యముల రామకృష్ణ , గౌరు వెంకట నరసింహారావు, కంభంపాటి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ గౌరీ శంకర్ విద్యాలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ & ముక్కా సాయి వికాస్ రెడ్డి

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్
జులై 31 జనసముద్రం న్యూస్



ఆంధ్రప్రదేశ్ తైక్వాండో అసోసియేషన్ ద్వారా రైల్వే కోడూరు ఎస్ వి కే స్పోర్ట్స్ అకాడమీ నుంచి పథకాలు సాధించిన విద్యార్థులు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగావిచ్చేసి, పథకాలను సాధించిన విద్యార్థులను అభినందించిన.. రైల్వే కోడూర్ ఎమ్మెల్యే అరవ శ్రీధర్ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ శ్రీ ముక్కా రూపానంద రెడ్డి తనయుడు సాయి వికాస్ రెడ్డి , అనంతరంఎమ్మెల్యే అరవ శ్రీధర్ మరియు ముక్కా సాయి వికాస్ రెడ్డి చేతుల మీదుగా మెడల్స్, సర్టిఫికెట్స్ అందుకున్న విద్యార్థులు, ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్స్, ఎస్ వి కే స్పోర్ట్స్ మాస్టర్ పులివెల్లీ శివాజీ మరియు ఎన్డీఏ కూటమి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విద్యార్థులకు పుస్తకాలు పెన్నులు పంపిణీ అభినందనీయం టిడిపి నాయకుడు - నిరుడు సురేష్



జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. జులై. 31. చిన్నారులకు నోటు పుస్తకాలు, పెన్నులు, పలకలు , స్టడీ మెటీరియల్ అందజేయడం అభినందనియమని టిడిపి నాయకుడు సురేష్ అన్నారు. మంగళవారం స్థానిక 26 వార్డు కార్మిక నగరంలోని ఎలిమెంటరీ పాఠశాలలో మాజీ విఆర్వో జాలాది ప్రభకర్ రావు ఆయన కుమార్తె దివ్యలతో వితరణతో మున్సిపల్ ఎలిమెట్రీ పార్సెల్ పాఠశాలలోని విద్యార్థులకు పుస్తకాలు పెన్నులు పలకలు మెటీరియల్ను వార్డు టిడిపి అధ్యక్షులు నీరుడు సురేష్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జాలాది ప్రభాకర్ రావు ప్రతి ఏడాది విద్యార్థులు పుస్తకాలు పెన్నులు వితరణ అందించడం గొప్ప విషయం అన్నారు.

ఈ కార్యక్రమంలో అమీర్ భాష , మీరావలి, బాదుషా , డి . నాగేశ్వర రావు , ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆగష్టు 6న నిరసన కార్యక్రమం

జనసముద్రంన్యూస్, జులై 31,:



రాష్ట్ర వ్యాపితంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనార్టీ , హాస్టల్స్ కేజీబీ , మోడల్ స్కూల్స్ , గురుకులాల సమస్యల పరిష్కారం కొరకు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆగస్టు 6 న నిరసన కార్యక్రమంలో భాగంగా ఈ నెల 20 ,30వ తేదీ వరకు హాస్టల్స్ సందర్శన కార్యక్రమం సందర్భంగా డోన్ నగరం లో ఉన్న ఎస్సీ , బీసీ హాస్టల్స్ ని సందర్శించడం జరిగింది .

ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వి.జాన్సన్ బాబు , నంద్యాల జిల్లా అధ్యక్షులు ప్రతాప్ , నాయకులు శశిధర్ రెడ్డి , ధర్మతేజ్ తదితరలు పాల్గొనడం జరిగింది.

# ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ను కలసిన ఎంఎస్ఎఫ్ నాయకులు



జన సముద్రం న్యూస్,31 జూలై,అనంతపురం.
అనంతపురం జిల్లా ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఆంధ్రప్రదేశ్ ఆర్థిక శాఖ మంత్రివర్యులు మరియు ఆంధ్రప్రదేశ్శాసనసభవ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి The Leader In You బుక్ ని ఇచ్చిన డాక్టర్ చౌదకి కృష్ణ మరియు MSF రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంత్రి సుదర్శన్

# షీ టీమ్స్ యాంటీ డ్రగ్స్ పై ప్రత్యేక అవగాహన సదస్సు తుంగతుర్తి సిఐ శ్రీనివాస్ నాయక్




తుంగతుర్తి ప్రతినిధి జూలై 31 జనసముద్రం న్యూస్ సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలో స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాల మరియు కళాశాల నందు జిల్లా ఎస్పీ శ్రీ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు తుంగతుర్తి సి ఐ శ్రీనివాస్ తుంగతుర్తి ఎస్ఐ శ్రీ ఏడుకొండలు సూర్యపేట షీ టీం ఎస్ఐ నీలిమ మేడం తుంగతుర్తిమండల కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో నందు 500 మంది బాలికలకు షీ టీమ్స్, మహిళల భద్రత మరియు,రక్షణ మత్తు పదార్థాలు మరియు గంజాయి పైన అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.

తుంగతుర్తి సీఐ శ్రీ శ్రీనివాస్ మాట్లాడుతూ..... జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ గారి అధ్వర్యంలో మహిళ రక్షణపై మత్తు పదార్థాలు మరియు గంజాయిలపై పటిష్టంగా పని చేస్తున్నామని, విద్యార్థినిలు సమస్యలు ఉంటే ఉపాధ్యాయుల దృష్టికి, అధికారుల దృష్టి తేవాలని, మానసిక దైర్యం కలిగి ఉండాలని, అనుకూల, ప్రతికూల సమయాల్లో స్పందించేలా అవగాహన కలిగి ఉండాలని తెలిపినారు లి షీ టీం మహిళా ఎస్సై నీలిమ మేడం తల్లిదండ్రుల కోరికలను, కళలను నెరవేర్చాల్సిన బాధ్యత మనపై ఉన్నది అని గుర్తు చేశారు. ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురు కావద్దు, వ్యక్తిగత వివరాలు, బ్యాంక్ ఖాతా ATM కార్డ్ వివరాలు, OTP వివరాలు ఇతరులకు తెలపవద్దు. ఇతరులు ఆశ చూపితే వారి ఆకర్షితులు కావద్దు అని తెలిపినారు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కొరినారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే వేధింపులపై 100కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు.

ఈ కార్యక్రమంలో..... షీ టీమ్స్ హెడ్ కానిస్టేబుల్ యల్లారెడ్డి, తుంగతుర్తిPS సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ వెంకన్న గోపి రవి మరియు భరోసా సెంటర్ నుండి మౌనిక మేడం మరియు శృతి మేడం మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సంధ్యా రాణి విద్యార్థినిలు పాల్గొని కార్యక్రమం ను విజయవంతం చేసినారు.

# అనుమానిత యువకులను పోలీసులకు అప్పగించిన గ్రామస్తులు



యాదాద్రి భువనగిరి జిల్లా జూలై. 31,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల పరిధిలోని జైనపల్లి గ్రామంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న యువకులను బుధవారం గ్రామస్తుల పట్టుకుని పోలీసులకు అప్పగించారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఐదుగురు యువకులు అనుమాదాస్పదంగా కనిపించడంతో గ్రామస్తులు విచారించగా యువకులు పొంతనలేని సమాధానాలు చెప్పారు. దీంతో వారు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని వారిని అదుపులోకి తీసుకున్నారు.

# కృష్ణాజిల్లా పోలీసు అధికారులతో నేర సమీక్షా సమావేశం నిర్వహించిన కృష్ణా జిల్లా ఎస్పీ శ్రీ ఆర్ గంగాధర రావు ఐపీఎస్.

జనసముద్రం న్యూస్
మచిలీపట్నం ప్రతినిధి. జులై. 31.



మహిళలు, చిన్నారులపై జరుగుతున్న నేరాల కట్టడికి ప్రతి ఒక్క పోలీస్ అధికారి కృషి చేయాలి. ఏమాత్రం నిర్లక్యం వహించిన చర్యలు తప్పవు.

గంజాయి, సేవించే వారిపై ప్రత్యేక నిఘా. యువత మత్తు బారిన పడకుండా విద్యాలయాల వద్ద అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. అలాగే కాలేజీల వద్ద పెద్దపెద్ద హెూడింగ్స్ ఏర్పాటు చేయాలి.

జిల్లా ఎస్పీ శ్రీ ఆర్ గంగాధర రావు ఐపీఎస్ ఈరోజు జిల్లా పోలీస్ అధికారులతో జిల్లా పోలీస్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్ నందు నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ నేర సమీక్షా సమావేశంలో జిల్లాలో నేరాల నియంత్రణపై ప్రత్యేక కార్యచరణతో ప్రణాళికా బద్ధమైన చర్యలు తీసుకుంటూ, ప్రతి ఒక్క పోలీస్ అధికారి సమన్వయంతో పనిచేసి జిల్లాలో ప్రశాంతమైన వాతావరణాన్ని నెలకొల్పేలా కృషి చేయాలని తెలిపారు. అపరిష్కృతంగా ఉన్న కేసులలో సమగ్ర దర్యాప్తు చేసి, మహిళా సంబంధిత నేరాల్లో ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి నిర్దిష్ట సమయం లోపల బాధితులకు న్యాయం అందించేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని నేరసమీక్షా సమావేశంలో చర్చించారు. మహిళలకు సంబంధించిన ఏ విషయమైనా సీరియస్గా తీసుకోవాలని సూచించారు. లా అండ్ ఆర్డర్ ను పరిరక్షించే విషయంలో అందరూ అధికారులు అప్రమత్తంగా ఉండాలి. వివిధ వర్గాల మధ్య గొడవలకు సంబంధించిన సమాచారం రాగానే అధికారులు హుటాహుటిన తరలి వెళ్లి అక్కడ గొడవ సద్దుమణిగేలా చేయాలని, విషయం ఎంత చిన్నదైనప్పటికీ తగినన్ని ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని అట్టి విషయంలో గ్రామ పెద్దల సహాయ సహకారాలు తీసుకోవాలని సూచించారు.

రాష్ట్ర ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అయిన మహిళలు మరియు బాలికల మిస్సింగ్ కేసులను మొదటి ప్రాధాన్యంగా స్వీకరించి వాటిని త్వరతగతిన వెతికి పట్టుకోవాలి.

ప్రతి స్టేషన్ పరిధిలో మహిళలు, చిన్నారులపై జరుగుతున్న నేరాలకు సంబంధించిన ఫిర్యాదులపై అలసత్వం ప్రదర్శించకుండా, వాటిపై విచారణ వేగవంతం చేసి బాధితులకు త్వరితగతిన న్యాయం అందించేలా చూడాలి.

డిఇ సీఈఓ వై ఆపరేషన్ నిర్వహిస్తూ గంజాయి పై ఉక్కుపాదం మోపే దిశగా కృషి చేయాలి. గంజాయి విక్రేతలను గుర్తించి వారి యొక్క కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలి.

కృష్ణాజిల్లాను మాదకద్రవ్యాల రహిత జిల్లాగా మార్చడంలోప్రతిఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి. గంజాయి రవాణా, క్రయవిక్రయాలు, నిర్మూలించి వాటి అవశేషాలను లేకుండా చేయాలి. అవసరం మేరకు విక్రేతల పై పిడి ఆక్ట్ ప్రయోగించాలి.

విద్యార్థులను, యువతను మాదకద్రవ్యాలు, గంజాయి బారిన పడకుండా కాపాడి, వారికి బంగారు భవిష్యత్తును అందజేయాలి.

రహదారి ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు చేపడుతూ నిరంతరం ప్రమాదాలు జరిగే ప్రాంతాలను, జరిగేందుకు ఆస్కారం ఉన్న ప్రదేశాలను బ్లాక్ స్పార్ట్స్ గా గుర్తించి ఆ ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు, బారికేడ్స్, రేడియం స్టిక్కర్స్ తో కూడిన డ్రమ్ములు ఏర్పాటుచేసి ప్రమాదాల నివారణకు కృషి చేయాలి. అలాగే జిల్లాలో ఉన్న చెక్ పోస్ట్ ల వద్ద నిరంతర వాహన తనిఖీలు నిర్వహిస్తూ ఉండాలి.

రోడ్ సేఫ్టీ, హైవే మొబైల్స్ వాహనాలతో నిరంతర గస్తీ నిర్వహిస్తూ నేరాలు జరిగేందుకు అవకాశం ఉన్న ప్రతి ప్రదేశంలో పెట్రోలింగ్ నిర్వహించాలి.

రౌడీ షీటర్స్ యొక్క కదలికలపై నిఘా ఏర్పాటు చేయాలి. జైలు శిక్ష అనుభవించి విడుదలైన పాత నేరస్తుల యొక్క ప్రస్తుత స్థితిగతులను సమీక్షిస్తూ యాక్టివ్ గా ఉన్న వారిపై అవసరం మేరకు పిడి ఏసి డి టి చట్టాన్ని ప్రయోగించాలి.

నాటికి పెరుగుతున్న సైబర్ నేరాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించాలి. ఆన్లైన్ మోసాల, సైబర్ నేరాల బారిన ప్రజలు ఏ విధంగా పడుతున్నారో క్షుణ్ణంగా వివరించాలి.

సామాజికమాధ్యమాల వినియోగంలో తీసుకోవలసిన జాగ్రత్తలను కళాశాలలో, విద్యాలయా లలో యువతకు తెలియచెప్పాలి.తీవ్రమైన అతి తీవ్రమైన కేసులను డి.ఎస్.పి స్థాయి అధికారులు ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తూ బాధితులతో స్వయంగా మాట్లాడి ఆ కేసులో పూర్వాపరాలను, నిజానిజాలను తెలుసుకొని కేసు దర్యాప్తు వేగవంతం చేయాలి.

నేరం జరిగాక ఆలోచించే కన్నా, జరగకముందే ముందస్తు ప్రణాళికలు రూపొందించుకొని, ప్రతి గ్రామ పరిధిలో సమాచార వ్యవస్థను బలోపేతం చేసుకుని గొడవలు, అల్లర్లు జరిగేందుకు ఆస్కారం ఉన్న సమాచారాన్ని సేకరించి దానికి అనుగుణంగా చర్యలు చేపట్టాలి.కేసు దర్యాప్తును కిందిస్థాయి సిబ్బందికి విడిచి ఎస్ హెచ్ ఓ. లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించే ప్రసక్తే లేదు, శాఖా పరంగా కఠిన చర్యలు తీసుకుంటాం.

ఈ నేర సమీక్ష సమావేశంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జి వెంకటేశ్వరరావు , అడిషనల్ ఎస్పీ ఏ ఆర్ ఎస్ వి డి ప్రసాద్ , డీఎస్పీలు అబ్దుల్ సుభాన్ , మురళీధర్ , జై సూర్య , శ్రీకాంత్ , సుభాష్ , నాగరాజు , రమేష్ , ఇన్స్పెక్టర్లు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా కాతోజు కృష్ణయ్య ఉద్యోగ విరమణ మహెూత్సవం.

- ♦విద్యుత్ లైన్ ఇన్స్పెక్టర్ గా 38 సంవత్సరాలుగా కృషి...
- ♦బీసీ ఉద్యోగుల పక్షాన అనేక కార్యక్రమాల్లో తోడ్పాటు..
- ♦ముఖ్యఅతిథిగా మారం శ్రీనివాస్..
- ♦కాతోజు కృష్ణయ్య పద్మ దంపతులకు పూలమాల శాలువాతో సన్మానం.



జనసముద్రం న్యూస్, మిర్యాలగూడ, జులై 31 :
విద్యుత్ లైన్ ఇన్స్పెక్టర్ గా 38 సంవత్సరాలు అనేక ప్రాంతాలలో పనిచేసి ప్రజలతో మమైక మయి వారి ఆదరాభిమానాలు చూ రగొన్నాడు కాతోజు కృష్ణయ్య. ఈ సందర్భంగా బీసీ విద్యుత్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం తన ఉద్యోగ విరమణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విద్యుత్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర సంయుక్త కార్య దర్శి మారం శ్రీనివాస్ హాజరయ్యారు.

**మారం శ్రీనివాస్ మాట్లాడుతూ..**

విధి నిర్వహణలో మెరుగైన సేవలందించే అధికారులకు ప్రజలలో మంచి గుర్తింపు ఉంటుందని అన్నారు.

విధుల్లో చేరిన నాటి నుంచి అహర్నిశలు కృషి చేసే ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పనిసరని పేర్కొన్నారు.

తనకు కేటాయించిన విధుల పట్ల నిబద్దతో పనిచేశా రని, సిబ్బందితో స్నేహభావంగా ఉంటూ క్రమ శిక్షణతో విధులు నిర్వహించారన్నారు.

బీసీ ఉద్యోగుల పక్షాన జరిగిన అనేక కార్యక్రమాల్లో కృష్ణయా పాల్గొన్నారని గుర్తు చేసుకున్నారు.

అనంతరం కృష్ణయ్య పద్మ దంపతులను పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా. సిబ్బంది శాలువా పూల మాలల తో శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో నల్గొండ జిల్లా అధ్యక్షులు గంజి వెంకన్న, జిల్లా కార్యదర్శి గిరి, సబ్ డివిజన్ ఎడిఈ కోడి రెక్క రవికుమార్ , నిఖిత, డివిజన్ అధ్యక్షులు బచ్చు రామచందర్, డివిజన్ కార్యదర్శి వెంకన్న. టౌన్ టూ ఏఈ వెంకటేశ్వర్లు, యూనియన్ సంఘాల నాయకులు తోట వెంకటేశ్వర్లు, రవీందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, హరికిషన్ , గంజి పాండు, శివ, సైదులు, ప్రభాకర్ రెడ్డి, సీతారాములు, పుల్లయ్య, కృష్ణారెడ్డి, శ్రీరాములు, రిజ్వాన్, అశోక్, మోతిలాల్, సబ్ ఇన్స్పెక్టర్ కోటేశ్వరరావు, వెంకటరత్నం, తదితరులు పాల్గొన్నారు

# క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేత క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందించుతాయి : ఎమ్మెల్యే జూలకంటి

జనసముద్రంన్యూస్, జులై 31,
పల్నాడు జిల్లా, వెల్దుర్తి మండలం.





క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందించేందుకు ఎంతగానో దోహదపడతాయని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. బుధవారం వెల్దుర్తి మండలకేంద్రంలోనిఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాచర్ల పట్టణంలో నిర్వహించిన స్వర్గీయ జూలకంటి నాగిరెడ్డి మెమోరియల్ ఓపెన్ క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేశారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి సయ్యద్ అన్వర్ భాష ఆధ్వర్యంలో టోర్నమెంట్ నిర్వహించారు. మొదటి బహుమతి పల్నాడు ఓవర్సీస్ జట్టు రూ. 1,33,318 నగదు బహుమతి గెలుచుకోగా, రెండవ బహుమతి ఎస్ ఆర్ తండా (శ్రీరాంపురం తండా) జట్టు రూ. 93,318లు, మూడవ బహుమతి పెద్దారెడ్డి జట్టు రూ. 63,318లు, నాలుగవ బహుమతి నరేంద్ర 11 జట్టు రూ. 33,318లు గెలుచుకున్నారు. ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ రాజు కు రూ. 10 వేల నగదు తో పాటు బెస్ట్ బ్యాట్స్ మెన్ క్రింద ఇంగ్లీష్ విల్లో బ్యాటు అందజేశారు. బెస్ట్ బౌలర్ గా ఎన్నికైన కోటికి అడిడాస్ షూస్ అందజేశారు. విజేతలు అందరిని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ యువ నాయకులు జూలకంటి అక్కిరెడ్డి , సయ్యద్ అన్వర్ భాష , జూలకంటి చిరంజీవి రెడ్డి , పులుసు ప్రతాపరెడ్డి, పంగులూరి పుల్లయ్య , రామా టాకీస్ జానీ, గోరంట్ల ధీరజ్, దొండపాటి శివనాగు, గోరంట్ల శ్రీ వాత్సవ్, పార్టీ నాయకులు కార్యకర్తలు క్రీడాకారులు పాల్గొన్నారు

# ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ (ఈ. ఎం. ఆర్. ఎస్) పనులు జోరుఅదుర్స్?? ఏ. ఎస్. ఆర్ .జిల్లా-బాలారం కొయ్యూరు మండలం

జనసముద్రం న్యూస్ తేదీ 31
అల్లూరిసీతారామరాజు జిల్లా



అల్లూరి జిల్లా - బాలరం పంచాయతీలో- కేంద్ర ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేయబడిన ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ పనులు జోరుగా సాగుతున్నాయి.

పనులు పటిష్టంగా జరుగుతున్నాయో లేదో అని పనులు పరిశీల చేయుటకు పర్యవేక్షణ అధికారులు వస్తూ పనులు క్వాంటిటీ, క్వాలిటీ విషయంలో గమనిస్తూ, వెళ్తూ ఉన్నట్లు సిబ్బందికి సలహాలు సూచనలు ఇస్తూ వెళుతున్నట్లుగా సైట్ ఇంజనీరు , సైట్ ఇన్చార్జి సిబ్బంది తెలియజేశారు. ఈ పనులు 2025 సంవత్సరంలో జూన్ నెలకి పూర్తి చేయాలని ఆదేశాలుఇవ్వటంజరిగిందనీ తెలియజేశారు. అప్పటికి పూర్తిచేయనియెడల ఫైన్ హెచ్చరికలు జారీ చేశారు.

ఈ పనులు పటిష్టంగా అమలు చేయాలని, జరుగుతున్న పనులు విషయాలు ఎప్పటికప్పుడు పాడేరు ప్రాజెక్ట్ అధికారి, వివరాలడుగుతున్నట్లు తెలియజేశారు సైట్ లో సిబ్బంది. ఇక్కడే కాకుండా అల్లూరు జిల్లాలో పలుచోట్ల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్ పనులు జరుగుతున్నట్లు కూడా సమాచారం. భావితరాలలో,, విద్యలో ఎంతో పోటీ తత్వం ఉండబోతుంది కాబట్టి ముందుచూపుతో కేంద్ర ప్రభుత్వం నిర్మిస్తున్న ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్ రేపటి తరాలకు ఎంతో ఉపయోగపడుతుంది. బాలారం ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్, నిర్మాణం చేపడుతున్న స్థలంలో ఉన్న సిబ్బంది,, సైట్ ఇన్చార్జి, సైట్ ఇంజనీర్ అడిగినప్పుడుసానుకూలంగాస్పందించటం జరిగింది.

# న్యాయం గెలిచింది అన్యాయం, అవినీతి ఓడిపోయింది

## అధికారులు ఇకనైనా కోర్టులను గౌరవించండి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ జులై 31

భూక్య శ్రీనుకు సంబంధించిన భూములను సర్వే చేయాలి :బోడ రమేష్ నాయక్
లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడుమహబూబాబాద్

హైకోర్టు తెలంగాణ కోర్టు ఆవరణలో ఒక వ్యక్తిపై ఒక గిరిజన లంబాడి కులానికి చెందిన వ్యక్తి హైకోర్టులో రెండుసార్లు కేసు గెలిచిన సందర్భంగా ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్ నాయక్ మాట్లాడుతూ ఒక గిరిజన లంబాడి కుటుంబానికి చెందిన భూక్య శ్రీను మరియు తన కుటుంబ సభ్యులు తనకు వారసత్వంగా సంక్రమించిన భూమి కోసం దాదాపు 15 సంవత్సరాలుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని నమ్ముకుని చట్టపరంగా న్యాయం పొందాలని ఆశతోటి ఎన్నో వడిదడుగులను, ఎన్నో అవమానాలను, ఎన్నో దాడులను ఎదుర్కొని ఈ న్యాయపోరాటంలో ఈ 15 సంవత్సరాల కాలంలో ఆర్థిక పరిస్థితి బాగాలేక, కడు బీదరికంలో ఉండి తనకుటుంబసభ్యులను ఎంతోమందిని పోగొట్టుకొని, న్యాయం గెలవాలంటే కోర్టును నమ్ముకోవాలని ఉద్దేశంతో, మొండి పట్టుదల తోటి ఎదురుచూసి హైకోర్టులో కేసును గెలుపొందారు.

మహబూబాబాద్ జిల్లా మహబూబాబాద్ మండలం శనిగపురం రెవిన్యూ పరిధిలో వీరారం తండాకు చెందిన భూక్య శ్రీను మరియు వారి కుటుంబ సభ్యులకు సంబంధించిన భూమి సర్వే నంబర్ 275, 278, 279 లలో సర్వే నెంబర్ 275లో 15



ఎకరాల 31 గుంటలు, సర్వేనెంబర్ 278లో 27 ఎకరాల 10 గుంటలు, సర్వేనెంబర్ 279లో 6 ఎకరాల 34 గుంటలు, ఈ భూమి తన తాతలకు 1973- 74 సంవత్సరంలో 38/ ఈ టెనెన్స్ యాక్ట్ ద్వారా సంక్రమించిన భూమిని కొన్ని సంవత్సరాలు వ్యవసాయం చేసిన అనంతరం తమ అవసరాల కోసం డాక్టర్ జన్నపురెడ్డి ప్రమోద్ రెడ్డి, జనపరెడ్డి మంజుల, సింగం మనోహర్, వద్ది వీరన్న, కుంచారపు వెంకటేశ్వర్లు, రామడుగు బ్రహ్మయ్య, వేల్పుల మనోరమ లతోపాటు మరి కొంతమందికి కొంత భూభాగం మాత్రమే అమ్మితే. గిరిజన లంబాడి కులానికి చెందిన, నిరక్షరాస్యులైన వారి అమాయకత్వాని అదునుగా చూసుకుని వారికి తెలవకుండానే వారికి ఉండబడిన భూములను మొత్తం అక్రమంగా ఆక్రమించుకొని, అక్రమ నిర్మాణాలను నిర్మించుకుంటున్నారు. ఈ విషయంపై భూక్య శ్రీను మరియు వారి కుటుంబ సభ్యులు చట్టాన్ని నమ్ముకొని దాదాపుగా 15 సంవత్సరాలుగా జిల్లా కోర్టు యందు మరియు హైకోర్టు యందు గెలిచిన కూడా అవినీతికి, అక్రమాలకు, లంచాలకు ఆశపడేఅధికారులుచట్టాన్ని కూడా గౌరవించకుండా చిల్లర డబ్బులకు కక్కుతి పడి భూక్య శ్రీను మరియు వారి కుటుంబ సభ్యులకు అన్యాయానికి గురి చేశారు. గత సంవత్సరం 2023వ సంవత్సరంలో ఒక గిరిజన లంబాడి కుటుంబానికి చెందిన వ్యక్తి హైకోర్టును ఆశ్రయించి తన భూములు సర్వే చేసి మా భూములు మాకు ఇప్పించాలని హైకోర్టు నుండి సర్వే ఆర్డర్ కాపీ తీసుకు వచ్చిన కూడా అవినీతి అధికారులు సహకరించలేకపోయారు. అగ్రవర్ణానికి చెందిన వ్యక్తి పై ఒక గిరిజన లంబాడ వ్యక్తి హైకోర్టు ద్వారా సర్వే చేయడానికి ఆర్డర్ కాపీ తీసుకు వస్తే దానిని అగ్రవర్ణానికి చెందిన ప్రమోద్ రెడ్డి మరియు అతని అనుచరులు సర్వే చేయనీయకుండా స్టే కాపీ తీసుకోవడం జరిగింది. ఇది చాలా బాధాకరం అయినా కూడా కుంగి పోకుండా న్యాయాన్ని, చట్టాన్ని నమ్ముకుని తనపై సర్వే చేయకుండా స్టే తీసుకొచ్చిన అదే హైకోర్టులో ప్రమోద్ రెడ్డి పై విజయం సాధించాడు. ఇకనైనా అధికారులు చట్టాన్ని గౌరవించి, న్యాయం వైపు నడవాలని కోరుతూ శ్రీనుకు సంక్రమించిన భూమి సర్వే నెంబర్ 275, 278, 279 లలో హైకోర్టును గౌరవిస్తూ సర్వే చేసి, హద్దులు సూచించి గిరిజన లంబాడి కులానికి చెందిన భూక్య శ్రీనుకు మరియు వారి కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో భూక్య శ్రీను నాయక్, భూక్య రవీందర్ నాయక్, వీరు నాయక్, రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల విద్యార్థులకు నూతన చట్టాలు మరియు సైబర్ క్రైమ్స్, మూఢనమ్మకాలు ,బాల్య, వివాహాల పైన అవగాహన సదస్సు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ జులై 31

మహబూబాబాద్ జిల్లా కురవి ఏకలవ్య మోడల్ స్కూల్ లో చదువుతున్న బాల బాలబాలికలకు సామజిక అంశాలపై ఏర్పాటు చేసిన అవగాహనా కార్యక్రమానికి మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఐపీఎస్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు.
విద్యార్థులతో మమేకమైయ్యారు.
వారిని గోల్స్ అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. మహబూబాబాద్జిల్లా పోలీస్ యంత్రాంగం ఎల్లపుడు అందుబాటులో ఉంటుందని అన్నారు...
నూతన చట్టాలు,షీ టీం గురించి వివరిస్తూ విద్యార్థులందరూ న్యూ క్రిమినల్ లా అండ్ సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని అపరిచిత వ్యక్తులతో ఫోన్ కాల్స్ గాని వాట్సాప్ కాల్ గాని మాట్లాడవద్దని అపరిచిత వ్యక్తులు కానీ అపరిచిత గ్రూపుల నుండి వచ్చినటువంటి అపరచిత లింకులను ప్రెస్ చేయవద్దని వివరిస్తూ ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు వెంటనే 1930 అనే టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి సమస్యను పరిష్కరించుకోవాలని, దీనిలో భాగంగా మహిళలు ఆపద సమయంలో డయల్100,షీ టీమ్ నెంబరుకు సంప్రదించాలని .
ఆడవాళ్ళు ఒంటరిగా ప్రయాణిస్తున్నప్పుడు ఏదైనా సమస్య వచ్చినపుడు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి టి- సేఫ్ ఆప్ ( ట్రీ విల్



షేప్)ను ప్రతి ఒక్క మహిళ ఉపయోగించుకోవాలని, ఏదైనా సమస్య వచ్చినప్పుడు మౌనంగా భరించ కుండా ముందుకు వచ్చి షీ టీమ్ ని సంప్రదించి ,వారి సమస్యలను పరిష్కరించుకొవాలని తెలపడం జరిగినది.
ప్రత్యేకంగా చిన్న పిల్లలకు గుడ్ టచ్,బ్యాడ్ టచ్ మీద అవగాహన కల్పించాలని అవసరమైన ఆత్మ రక్షణ విద్యలను నేర్చుకోవాలి అని
సోషల్ మీడియా ను వాడుతున్న వారు వాటి పరిధి ని తెలుసు కోవాలని అపరిచిత వ్యక్తులతో మాట్లాడరాదని,
ఒక వేళ సోషల్ మీడియా లో హరాస్మెంట్,సైబర్ క్రైమ్ కు గురి అయితే తక్షణమే షీ టీమ్ కానీ,పోలీసులకుకానీసంప్రదించాలనితెలియచేసారు .షీటీంనుసంప్రదించడానికి వి ఆర్ కోడ్ విధానాన్ని ఫేస్బుక్ట్విట్టర్ఇంస్టాగ్రామ్ ఉపయోగించుకోవాలని, అలాగే సోషల్ మీడియా లో కూడాషీ టీం ను సంప్రదించవచ్చని తెలియచేయడం జరిగినది.

ఇంకా మానవ అక్రమ వివాహ రవాణా, ఉమెన్ సేఫ్టీ అండ్ సెక్యూరిటీ క్యూఆర్ కోడ్ పిటిషన్ మరియు సైబర్ నేరాల అండ్ సైబర్ సెక్యూరిటీ సేవలు,1930, మరియు ఫోక్సో చట్టాల గురించి బాల్యగురించి180మంది విద్యార్థినీలకు అవగాహన కల్పించడం ఈ అవగాహన కార్యక్రమంలో భాగంగా అమ్మాయిలు వివిధ గ్రామాల నుండి వస్తుంటారు. ఎవరిని గుడ్డిగా నమ్మొద్దని తమ వ్యక్తిగత విషయాలను వ్యక్తిగత ఫోటోలని సోషల్ మీడియాలో గాని, ఇతరులకు గాని షేర్ చేయొద్దని.. అట్టి ఫోటోలను అడ్డుపెట్టుకొని బ్లాక్ మెయిల్ చేసే అవకాశం ఉంటుంది, కావున తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఒకవేళ ఎవరైనా అలా బ్లాక్మెయిల్ చేసినట్లయితే పరువు పోతుందని భయపడకుండా షీ టీమ్ ని సంప్రదించాలని... షీ టీం కి కంప్లైంట్ చేసినట్లయితే కంప్లైంట్ యొక్క వివరాలుగొప్యంగా ఉంచబడతాయని, బాధితురాలు షీ టీమ్ ఆఫీస్ కి రాలేని పక్షంలో షీ టీం సభ్యులే వారి దగ్గరికి వెళ్తారని కావున ఎలాంటి భయం లేకుండా కంప్లైంట్ చేయాలని, షీ టీమ్ వాట్స్ అప్ నంబర్స్ 8712656935, 7901142009 కి తెలియచేసినచోతగినచర్య తీసుకుంటామని చెప్పడం జరిగింది.
ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ డిఎస్పీ తిరుపతి రావు, రూరల్ సీఐ శరవయ్య, కురవి ఎస్.ఐ గోపి, స్కూల్ ఇంచార్జి ప్రిన్సిపాల్ జ్యోతి, టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

# బోధకాలు నివారణకు ప్రతిఒక్కరూ కృషిచేయాలి::జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ జూలై.31

బోధకాలునివారణకై వైద్యులు, సిబ్బంది ప్రతిఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.
బుధవారం ఐ.డి.ఓ.సి లోని కాన్ఫరెన్స్ హాలులో వైద్యశాఖఆధ్వర్యంలో బోధకాలు నివారణకు యాక్షన్ ప్లాన్ పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆగస్టు 10 నుండి 25 వ తేదీ వరకు జిల్లాలో నిర్వహించనున్న ఎండీఏ (మాస్ డ్రగ్ అడ్మిస్ట్రేషన్) బోధకాలు వ్యాధి నివారణకు రెండేళ్ల వయసు దాటిన వారంతా డి.ఈ.సీ,ఆల్బెండజోల్ మాత్రలు తీసుకోవాలన్నారు.
ఈ కార్యక్రమాన్ని గ్రామాల్లో, పట్టణాల్లో విస్తృతంగా ప్రజలకు అవగాహనా కల్పించాలని అందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో ఆశా, ఏ.ఎన్. ఎం., అంగన్వాడీ సిబ్బంది, పంచాయతీ సెక్రటరీ , స్వయం సహాయక బృందాల సభ్యులు బృందంగా ఏర్పడి,పలు సేవా సంఘాలసభ్యులనుకలుపుకొని ఇట్టి కార్యక్రమముపై ప్రజలకు అవగాహన పరచాలని, పట్టణ ప్రాంతాల్లో వైద్య సిబ్బంది,మునిసిపల్ సిబ్బంది తో పాటు ప్రజాప్రతినిధులు సహకారంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ముఖ్యంగా



జిల్లాలోని పాఠశాలల్లో, హాస్టళ్లలోని విద్యార్థులకు ప్రత్యేక దృష్టితో మాత్రల పంపిణీని జరిగేలా అధికారులు చూడాలన్నారు. ఇందులో భాగంగా 10 వ తేదీ నుండి 12 వ తేదీ వరకు బూత్ లెవల్ లో మాత్రలు పంపిణీ ఉంటుందని, 13 వ తేదీ నుండి 22 వ తేదీ వరకు ఇంటింటి కార్యక్రమంలో మాత్రలు పంపిణీ కార్యక్రమం ఉంటుందని, మిగిలిన వారికి 23వ తేదీ నుండి 25వ తేదీ వరకు మాత్రలు మింగించబడునని అన్నారు.
ఈ కార్యక్రమంలో జెడ్ పి సీఈఓ నర్మద, జిల్లా వైద్యశాఖ ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కళావతి భాయి, డి.డబ్ల్యూ.ఓ వరలక్ష్మి, వ్యవసాయ అధికారి అభిమన్యుడు, జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు,డి.ఐ.ఈ.సి అధికారి డాక్టర్ వెంకట్రాములు, ప్రోగ్రామ్ అధికారులు వివిధ మండలాల వైద్యాధికారులు, బిసి, ఎస్.సి, ట్రైబల్, మైనారిటీ హాస్టల్ అధికారులు, డి.ఈ.ఓ రామారావు, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మల నరసయ్య వర్ధంతి విగ్రహానికి ఘనంగా నివాళులు

జనసముద్రం జిల్లా ప్రతినిధి:

వలిగొండ మాజీ ఎంపీపీ క్రీ, శే,తుమ్మల నర్సయ్య గారి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఈరోజు వలిగొండ మండలం నరసయ్య గూడెంలో వారి విగ్రహం కి పూలమాల వేసి నివాళులర్పించి వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి గారు,మరియు ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ పరామర్శించి వారి చిత్రపటానికి నివాళులర్పించడం జరిగింది, ఈ కార్యక్రమంలో పబ్బు శ్రీనివాస్ గౌడ్,బండి రవి తుమ్మల సంతోష్ ,వేములకొండ మాజీ గుడి చైర్మన్ కేసిరెడ్డి దయాకర్ రెడ్డి,మాజీ సర్పంచ్ తుమ్మల దామోదర్,సురేందర్,కందల రామకృష్ణ రెడ్డి,కట్ట బాలరాజు,కట్ట విన్నిశెట్,ఐలయ్య, విష్ణు,BRS జిల్లా నాయకులు కుతాడి సురేష్,వల్లపు



విజయ్,గాజుల నవీన్,దాండబోయిన బాలరాజు,గోదాసు అనిల్,కట్కూరునరేష్,మోతేమనోహర్,మిర్యాల శేషు, తదితరులు ఉన్నారు

# బిజేపీ మండల రూరల్ శాఖ ఉపాధ్యక్షులు శంకరయ్య మృతి



చొప్పదండి(జనసముద్రం న్యూస్):

చొప్పదండి మండల రూరల్ శాఖ ఉపాధ్యక్షులు వెదురుగట్ట గ్రామ నివాసి జిల్లాల శంకరయ్య (52) అకాల మృతికి పార్టీకి తీరని లోటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన బిజేపీ జిల్లా అధ్యక్షులు గంగడి కృష్ణారెడ్డి, చొప్పదండి మండల అధ్యక్షులు మావురం సుదర్శన్ రెడ్డి మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, జుంగొని తిరుపతి గౌడ్ మండల ఉపాధ్యక్షులు బద్దేనపెల్లి తిరుపతి మాజి సర్పంచ్ గుంట రవిమండలప్రధాన కార్యదర్శి గంకిడి వెంకట రమణారెడ్డి అంజయ్యసీనియర్నాయకులుకార్యకర్తలుపరామర్శించినారు

# ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి

చొప్పదండి(జనసముద్రం న్యూస్):

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వెదురుగట్ట గ్రామస్తుడైన జిల్లా శంకరయ్య 52 సంవత్సరాల వ్యక్తి ఆటో నడుపుకుంటూ, వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగించేవాడు ఇతనికి ముగ్గురు కుమార్తెలు అందరికీ పెళ్లిళ్లు అయినవి, ఇతనికి ఒక ఎకరం వ్యవసాయ భూమితోపాటుకొంతకౌలుకలదు తన భార్య సహాయంతో వ్యవసాయం చేస్తున్నారు. తేదీ 30.07.2024 రోజున సాయంత్రం 4:30 కు హెచ్ఎఫ్ డీలక్స్ మోటార్ సైకిల్ పై వెళ్లి వ్యవసాయ పనులు చూసుకుని తిరిగి సాయంత్రం ఇంటికి వస్తుండగా పాత ఎల్లమ్మ గుడివద్దకు రాగానే మోటార్ సైకిల్ అదుపుతప్పి ప్రమాదవశాత్తు కింద పడిపోయి తలకు రక్త గాయంతో వెంటనే



అంబులెన్స్ లో హాస్పిటల్ కి తీసుకు వెళ్లగా అప్పటికే చనిపోయినాడని డాక్టర్ తెలిపినారు. కావున శంకరయ్య భార్య అయిన జిల్లల రాజేశ్వరి వయసు (48) వారి ఫిర్యాదు మేరకు చొప్పదండి ఎస్ఐ అనూష కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టుగా తెలిపినారు.

# జంపా కృష్ణకిషార్ ఆశయాలు కొనసాగించాలి కె. అల్తాఫ్



జనసముద్రం న్యూస్,31 జూలై,అనంతపురం.

శాస్త్రీయ దృక్పథం అమలు కాబడిన నాడే వ్యవస్థ ప్రక్షాళన అవుతుందని అందుకు శ్రీ జంప కృష్ణ కిషోర్ గారి ఆశయాలను కొనసాగించాలని ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు కే అల్తాఫ్ అన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక రాష్ట్ర కోర్ కమిటీ నాయకులు, జన విజ్ఞాన వేదిక జాతీయ అధ్యక్షులు కీర్తిశేషులు జంపా కృష్ణ కిషోర్ గారి ప్రథమ వర్ధంతి సభ స్థానిక కార్యాలయంలో జరిగింది.
జంపా కృష్ణ కిషోర్ గారు సామాజిక సేవలో నిరంతరము శ్రమిస్తూ,ప్రజలలో మూడనమ్మకాలపై అవగాహన కల్పిస్తూ, శాస్త్రీయ దృక్పథం పెంచడం ,సమాచార చట్టం,రాజ్యాంగం,గ్రామసభల పై తీవ్రంగా కృషి చేసారు. ఈ కార్యక్రమంలో ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం సాంబశివుడు జిల్లా నాయకులు ఎం సుబ్బరాయుడు ,టివి రెడ్డి, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ గోపాల్ నాయక్ కోటి గారి వన్నప్ప, మధుసూదన్ ,టీఎన్ రసూల్, నరసింహులు, మునీర,ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సియం చంద్రబాబు నాయుడిని కలిసిన ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

జనసముద్రంన్యూస్, జులై 31, వెలగపూడి.

వెలగపూడి సెక్రటేరియట్ లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని బుధవారం కలిసి సిపిఐ ప్రతినిధి వర్గంలో ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఓబులేసు కార్మికరంగంసమస్యలను వివరించారు. ఈ సందర్భంగా పెండింగ్లో ఉన్న అన్ని రంగాల సమస్యలను ఆయన ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. సియం ని కలిసిన వారిలో ముప్పాళ్ళ నాగేశ్వరరావు, నారాయణ, రామకృష్ణ మరియు కొంత మంది ప్రముఖులు ఉన్నారు.



# జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డ్ (బిసి ఈ బి) కార్యదర్శిగా వాంకుడొత్ బాలాజీ నాయక్ నియామకం....!!



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ జులై 31

మహబూబాబాద్ జిల్లా ఉమ్మడి పరీక్షల నిర్వహణ కోసం మూడు సంవత్సరాల కాలానికి కమిటీని ఎన్నుకోవడం జరిగింది ఈ కమిటీ జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు అధ్యక్షతన జిల్లాలో ఉన్న ముగ్గురు మండల విద్యాశాఖ అధికారులు రాము, ఫుల్ చంద్, శ్రీదేవి , ఏసీజీ శ్రీరాములు, ప్రధానోపాధ్యాయ సంఘ జిల్లా అధ్యక్షులు ఇస్లావత్ లచ్చిరాం నాయక్, ప్రధానోపాధ్యాయులు బాణోత్ శంకర్ నాయక్, కార్యాలయ సూపర్ డెంట్ ఉమామహేశ్వర్ లు సమావేశం అయి ఈ నూతన కమిటీ ని ఎన్నుకోవడం జరిగింది ఈ కమిటీ మూడు సంవత్సరాల పాటు తమ విధులను నిర్వహిస్తోంది ఈ కమిటీకి సెక్రటరీ గా నేరడ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వాంకుడొత్ బాలాజీ నాయక్, మరియు అసిస్టెంట్ సెక్రటరీ గా సమ్మెట సతీష్ ని ఎన్నుకోవడం జరిగింది అదే విధంగా ఈ కమిటీ లో ప్రధానోపాధ్యాయులు, ప్రైవేట్ పాఠశాల ప్రిన్సిపాల్ లు కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ లు సభ్యులు గా ఉంటారు ఈ కమిటీ జిల్లాలో పరీక్షల నిర్వహణ మరియు పదవ తరగతి వారికి ప్రత్యేక స్టడీ మెటీరియల్స్ అన్ని ఈ కమిటీ ద్వారా నిర్వహిస్తారు . తమ ఎన్నికకు సహకరించిన జిల్లా విద్యాశాఖ అధికారి రామారావుకి, మరియు ప్రధానోపాధ్యాయుల సంఘ జిల్లా అధ్యక్షులు ఇస్లావత్ లచ్చిరాం నాయక్ లకు ధన్యవాదాలు తెలియజేసారు

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

## ఆర్థిక సాయం అందజేసిన టెన్త్ క్లాస్ బ్యాచ్



మునగాల ప్రతినిధి జనసముద్రం న్యూస్, (జూలై 31): మునగాల మండల పరిధిలోని కలకోవ గ్రామానికి చెందిన కొమర్రాజు లక్ష్మయ్య ఇటీవల కాలంలో బోరుబావి గుంటలో మోటర్ ను బయటికి తీసే సమయంలో బోరు గుంటలో గాలి ఆడక అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన తెలిసిన విషయమే. లక్ష్మయ్య మరణ వార్త తెలుసుకున్న తన తోటి 1991- 92 సంబంధించిన బ్యాచ్ కొమర్రాజు లక్ష్మయ్య దశదినకర్మలో పాల్గొని అతని భార్య కు 16,500 రూపాయలు ఆర్థిక సాయం అందించారు.

## బచ్చు లక్ష్మి కుమారి భౌతిక కాయానికి నివాళులర్పించిన ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు చేడే వెంకటేశ్వరరావు



బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్, (జూలై 31): మండల పరిధిలో రావినూతల గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్తలు లిబచ్చు వెంకటేశ్వరరావు, బచ్చు శ్రీనివాసరావు తల్లి బచ్చు లక్ష్మి కుమారి, అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం ఆర్యవైశ్య సంఘం సభ్యులు ఆమె భౌతికాయానికి నివాళులర్పించారు.

**ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...**

ఆర్య వైశ్య సంగం అధ్యక్షులు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలిఅని కోరారు. నివాళులర్పించిన వారిలో బోనకల్ మండలం ఆర్య వైశ్య అధ్యక్షులు చెడె వెంకటేశ్వర్లు, రంగా జనార్దన్ పల్లపోతుల గోపి, రంగా హనుమంతు రావు, కలవల లక్ష్మి నారాయణ (బాబు), గుర్రం పూర్ణచంద్రరావు, గుర్రం వెంకటేశ్వర్లు, గుర్రం పుల్లారావు, వెచ్చా సీతారాములు, వెచ్చా శ్రీనివాస్ రావు, మిరియాల రవి ప్రసాద్, చెడే వేణు, చవట మధు, గుర్రం సుధీర్, పబ్బతి బ్రహ్మం, కలవల సుబ్బారావు, కోణతాలపల్లి నాగేశ్వరరావు, చల్లా ప్రసాద్, వేముల మోహనరావు, చేడే జనార్ధన్, పులకండం వెంకటేశ్వర్లు వారియొక్క కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు.

## లక్ష్మీ నరసింహ కళ్యాణానికి మహోత్సవానికి బోనాల పండుగ

యాదాద్రి భువనగిరిజిల్లా ప్రతినిధి, జనసముద్రం న్యూస్, (జూలై 31): యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం కాచారం గ్రామంలో ఈనెల తొమ్మిదో తారీఖు ఉదయం 11 గంటలకు నిర్వహించే లక్ష్మీనారాయణ స్వామి కళ్యాణం బోనాలు పండుగకు భువనగిరి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ గారిని ఆ దేవాలయ నిర్వాహకులు డాక్టర్ అంజయ్యస్వామికార్యక్రమానికిముఖ్యఅతిథిగాఆహ్వానించడం జరిగింది ఇటి కార్యక్రమంలో కుక్కుటమ్ చంద్రశేఖర్ జిల్లా కన్స్యూమర్ ఫోరం అధ్యక్షుడు భువనగిరి వాసవి క్లబ్



అధ్యక్షులు ఆకుల రమేష్ బిజ్జాల మహేష్ వాసవి క్లబ్ భువనగిరి కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణ గిరి శ్రీమన్నారాయణను దర్శించుకున్న మాజీ మార్కెట్ చైర్మన్ పోతున్న ప్రమోద్ కుమార్

జనసముద్రం న్యూస్, (జూలై 31): యాదాద్రి జిల్లా ప్రతినిధి: భువనగిరిలో స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామివారిని చైర్మన్ మానపల్లి మురళీకృష్ణ గారితో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమా ఎస్ , మధుకర్ , బాలేశ్వర్ శరత్ యాదవ్ , శ్యామ్,స్వర్ణగిరిశ్రీ వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకుని భువనగిరి ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకోవడం జరిగింది

చైర్మన్ మురళీకృష్ణ గారితో మాట్లాడుతూ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ భువనగిరిలో ఒక అద్భుతమైన దేవాలయం స్వర్ణగిరి, పుణ్యషేతాన్ని నిర్మించినందుకు ధన్యవాదాలు తెలియజేయడం జరిగిందిలిఅదేవిధంగా స్వర్ణ గిరి వ్యవ





ఆలయ చైర్మన్ మురళీకృష్ణ ప్రమోద్ కుమార్ గారిని శాలువాతో మరియు స్వామివారి తీర్థప్రసాదాలు మరియు స్వామివారి పటంతో వారిని సన్మానించడం జరిగింది.

## కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ నవీన్ కుమార్ మరియు పీపీ చిల్కమరి వెంకటేశ్వర్లు ని సత్కరించిన మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఐపీఎస్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ జులై 31 గంజాయి కేసులో పట్టుబడ్డ నిందితుడికి తమ వాదన తో 20 సంవత్సరాల కఠిన కారాగారా శిక్ష పడుటకు కృషి చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ చిల్కమరి వెంకటేశ్వర్లు ని మరియు గంజాయి రవాణా కేసులో ఇద్దరికీ 20 సంవత్సరాలు కఠిన కారాగారా శిక్ష, ఒక్కొక్కరికి 2 లక్షల రూపాయల జరిమానా పడటంలో కోర్ట్ వారికి కావాల్సిన సాక్షాధారాలు ప్రెవేశపెట్టడంలో ఉత్తమ ప్రతిభ కనబరచిన డోర్నకల్ కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ ( సి ఓ డి ) నవీన్ కుమార్ ను కోర్ట్ లైజనింగ్ ఆఫీసర్ ఎస్ఐ పవన్ కుమార్ ను మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఐపీఎస్ జిల్లా పోలీస్ కార్యాలయంలో శాలువా తో సత్కరించి అభినందించడం జరిగింది.డిఎస్పీ తిరుపతి రావు, డోర్నకల్ సీఐ ఉపేందర్ పాల్గొన్నారు

## బంజరు దొడ్డిలో వేసిన పశువులను జరిమానా చెల్లించి తీసుకువెళ్లాలి : ఈవో రాహుల్

జన్నారం మండల రిపోర్టర్ జనసముద్రం న్యూస్ జులై 31 మంచిర్యాల జిల్లా జన్నారం మండలం పొన్కల్ గ్రామపంచాయతీ కార్యాలయం సమీపంలో ఉన్న బంజరు దొడ్డిలో వేసిన పశువులను వాటి యజమానులు జరిమానా చెల్లించి తీసుకొని వెళ్లాలని ఈవో రాహుల్ సూచించారు .బుధవారం కొంతమంది యజమానులు అక్కడికి వచ్చి ఒక్కొక్క పశువుకు వెయ్యి రూపాయల చొప్పున జరిమానా చెల్లించి వాటిని తీసుకువెళ్లారు. మిగిలిన పశువులను కూడా జరిమానా చెల్లించి,



తీసుకొని వెళ్లాలని లేని పక్షంలో గోశాలకు తరలిస్తామని ఈవో స్పష్టం చేశారు.

## ఆగస్టు నెలలో సదరన్ క్యాంపులు అభివృద్ధి అధికారి జయదేవ్ ఆర్య

జనసముద్రం న్యూస్, కోహెడ జూలై 31: వికలాంగుల సదరన్ క్యాంప్ ఆగస్టు మాసంలో సిద్దిపేట జిల్లా కేంద్రంలో ని ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించనున్నట్లు గ్రామీణ అభివృద్ధి అధికారి జయదేవ్ ఆర్య తెలిపారు. గ్రామీణ అభివృద్ధి సంస్థ జిల్లా గ్రామీణ పేదరిక మూలన సంస్థ (డి ఆర్ డి ఏ) ఆధ్వర్యంలో సిద్దిపేట ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి నందు వికలాంగుల సదరన్ క్యాంప్ ఆగస్టు -2024 నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఆగస్టు 8, ఆగస్టు 22 తేదీల్లో ఆర్థోపెటిక్ విభాగంలోనూ, 22వ తేదీన మానసిక రోగులకు అలాగే ఒకటవ తేదీ 29వ తేదీల్లోకంటిచూపుకుసంబంధించిన విభాగములోను,




చెవుడు మూగ కు సంబంధించిన విభాగంలో 8 వ తేదీ అలాగే 29వ తేదీన డాక్టర్లు అందుబాటులో ఉండి తగిన పరీక్షలు నిర్వహిస్తారని, జిల్లాలో ని వికలాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ క్యాంప్ లో పాల్గొనదనలచిన వికలాంగు లు మీసేవ ద్వారా స్లాట్ బుక్ చేసుకొని తమకు కేటాయించిన రోజున సిద్దిపేట జనరల్ ఆస్పత్రికి రావాలని అలాగే తమతో పాటు మీసేవ రశీద్, పాస్పోర్ట్ సైజ్ ఫోటో, ఆధార్ కార్డు జిరాక్స్, శారీరక వైకల్యం మనకు సంబంధించిన ఫోటో గతంలో డాక్టర్లు మెడికల్ రిపోర్టులు ఎక్రేలు ఇన్ కాపీలను వెంట తీసుకొని రావాలనిజయదేవ్ఆర్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## మధ్యప్రదేశ్ లో ఆగస్ట్ 3.4 తేదీలలో జరుగు భూపాల్ గౌడ జాతీయ సమ్మేళనంను జయప్రదం చేయండి:గౌడ వధూ వరుల పరిచయ వేదిక

ఖానాపూర్ నియోజకవర్గం, జులై 31, (జనసముద్రం న్యూస్): ఆగష్టు 3, 4 తేదీలలో మధ్యప్రదేశ్ రాష్ట్ర రాజధాని భూపాల్ పట్టణం కోలార్ రోడ్ లోని ఆర్ ఎన్ఎం, ఎల్ఎం సిటి యునివార్సిటీ సభ మందిరంలో గౌడ జాతీయ సమ్మేళనం, గౌడ వదు వరులను పరిచయ వేదిక నిర్వహించడం జరుగుతుంది.

ఈ సమ్మేళనానికి తెలంగాణ రాష్ట్రం నుండి 20 మంది ప్రతినిధుల బృందం మోకుదెబ్బ ఆధ్వర్యంలో వెళ్లడంజరుగుతుంది. ఈ కార్యక్రమంలొ మోకుదెబ్బ జాతీయ అధ్యక్షులు, తెలంగాణ గౌడ సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ అమర వేణి నర్సాగౌడ్, జాతీయ సెక్రటరీ జనరల్ రాగుల సిద్ది రాములు గౌడ్, జాతీయ ప్రధాన కార్యదర్శి కొండాపురం బాలరాజ్ గౌడ్, జాతీయ కోశాధికారి ఏవి బాలేషం గౌడ్, జాతీయ ఉపాధ్యక్షులు ముత్యం నర్సింలు గౌడ్, రాష్ట్ర



వర్కింగ్ ప్రెసిడెంట్ కేసరి ఆంజనేయులు గౌడ్, ఆనంతుల రమేష్ గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగుల కిరణ్ కుమార్ గౌడ్, రాష్ట్ర నాయకులు కదిరే ఆంజనేయులు గౌడ్, పచ్చిమడ్ల స్వామి గౌడ్, గుండ్ల పృథ్విరాజ్ గౌడ్, లతో పాటు పలువురు రాష్ట్ర నాయకులు పాల్గొగనున్నారు. ఈ సమ్మేళనంలో దేశంలోని వివిధ రాష్ట్రాలలో వివిధ పేర్లతో పిలవబడే గౌడ కులస్తులందరి ఒకే తాటిపైకి తెచ్చి గౌడ జాతిని ఐక్యం చేయడానికి ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం గౌడ వదు వరులను పరిచయ వేదిక ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమానికి వివిధ దేశాలలో స్థిరపడిన గౌడ జాతి వదు వరులు పాల్గొనడం జరుగుతుంది. ఈ కార్యక్రమాన్ని దేశంలోని గౌడ, శెట్టి, బలిజ, శ్రీశైన, యాత, నాడర్, ఈడిగ, ఏజువా, జైస్వాల్, గుప్త, కలుచూరి, వివిధ రాష్ట్రాలలో వివిధ పేర్ల తో ఉన్న గౌడ కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆగష్టు 3, 4 న జరిగే గౌడ జాతీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం జాతీయ అధ్యక్షుడు అమరవేణి నర్సాగౌడ్, జాతీయ ప్రధాన కార్యదర్శి రాగుల సిద్ది రాములుగౌడ్,గౌడసంఘం నాయకులు పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచిన తర్వాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి.

### పచ్చిపాల రామకృష్ణ యాదవ్ .బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి.

మునగాల ప్రతినిధి జులై 31 జనసముద్రం న్యూస్ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన మాట ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్.

పచ్చిపాల రామకృష్ణ యాదవ్ .బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి. మాట్లాడుతూ.

ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ బీసీలకు చేపట్టి బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో 42% రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చి చేతులు దులుపు ఉంటే బీసీలు తిరుగుబాటు చేస్తామని ఆయన అన్నారు. ఎన్నికల ముందు బీసీల కు రిజర్వేషన్ల ఆశ చూపి బీసీలను చిన్నచూపు



చూస్తున్న ఆయన హెచ్చరించారు.

బీసీరిజర్వేషన్లు పెంచకుండా బీసీలను బిచ్చగాలుగా చూస్తున్నటువంటి కొంతమంది నాయకులు బీసీలను కేవలం ఓటు బ్యాంకు గా చూస్తున్నారు. తప్ప చిన్న చిన్న పదవులలో బీసీలు కూర్చున్న ఓర్చుకోలేని రాజకీయ ప్రబుద్ధుల కు బీసీలు త్వరలో నే పెట్టి గుణపాఠం చెప్తారని ఆయన హెచ్చరించారు. ప్రత్యేక రాష్ట్ర తరహాలో త్వరలోనే తెలంగాణలో బీసీల ఉద్యమంప్రారంభమవుతుందనిఆయనహెచ్చరించారు. ఎన్నికల ముందు ఒకలా ఎన్నికలు ముగిశాక మరోలాఉండేకొంతమందినాయకులనుప్రజలందరూ గమనిస్తున్నారని ఆయన అన్నారు. స్థానిక సంస్థల లో రిజర్వేషన్ల విషయంలో ప్రభుత్వం బీసీల పక్షపాతిగా ఉండకపోతే మాత్రం రాష్ట్రంలో బీసీలు అగ్నిగుండంలమండే ప్రమాదం ఉంటుందని ఆయన ప్రభుత్వానికి హెచ్చరించారు..

## ఆదర్శ పాఠశాలలో మిషన్ పరివర్తన్ అవగాహన కార్యక్రమం

జనసముద్రం జూలై 31: డిండి: నల్లగొండ జిల్లా డిండి మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల మరియు కళాశాలలో బుధవారం స్థానిక పోలీసు వారి ఆధ్వర్యంలో గంజాయి, మాదకద్రవ్యాల నిషేధం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్, సబ్ సబ్ ఇన్స్పెక్టర్ రాజు, హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలకు బానిసై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని,ఒక్కసారి వీటికి బానిస అయితే జీవితంలో కోలుకోవడం చాలా కష్టం అవుతుందని అన్నారు.ఒక్కసారి గంజాయి ఇతర మత్తు పదార్థాలు సేవిస్తే ఆరు నెలల వరకు దీని యొక్కప్రభావంశరీరంలోఉంటుందనితెలియజేశారు. ఒకసారి గంజా సేవించి పట్టుబడితే పోలీస్ స్టేషన్లో ఎఫ్ఐఆర్ నమోదు అయ్యి జైలుకు వెళ్తే జీవితంలో



ప్రభుత్వ,ప్రైవేట్ ఉద్యోగాలకు అనర్హులు అవుతారని అన్నారు. గంజాయి ఎవరైనా తీసుకుంటున్న, సమాచారంతెలిసిన,క్రయవిక్రయాల కు సంబంధించిన సమాచారం పోలీస్ వారికి 100 నెంబర్ కు తెలియజేయాలని సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. సైబర్ నేరాల పట్ల



విద్యార్థులు తమ తల్లిదండ్రులకు బ్యాంకు ఖాతా విషయములో సరైన అవగాహన కల్పించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ కోమటిరెడ్డి రవీందర్ రెడ్డి, హోంగార్డులు చందు,కాసిం, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ కరుణాకర్ రెడ్డి,అధ్యాపక బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదపు అంచున భారీ వృక్షం భయాందోళనలో సమీప ప్రాంత ప్రజలు

చిట్వేలి జనసముద్రం జులై 31 అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం పాత చర్చికి పక్కన టీవీఎస్ షోరూం ఎదురుగా భారీ వృక్షం ఎండిపోయి పూర్తిగా ఉంది నేల నుంచి పూర్తిగా ఎండిపోయింది అటు పంచాయతీ వారు కానీ రోడ్ల భవనాల శాఖ వారు గానీ ఆ ఎండిపోయిన వృక్షాన్ని తొలగించడానికి చొరవ చూపకపోవడం వల్ల ఆ చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు భయాందోళనలో ఉన్నారు వర్షాకాలం ప్రారంభమైనప్పుడు నుండి బలమైన గాలులు వీస్తే నిత్యం జనసంచారం ఉంటుంది అలాగే మెయిన్ రోడ్ కావడంతో రాపూరు కోడూరు వైపు పోయే వాహనాలు తిరిగి ఆ ప్రాంతంలో ఆస్తి నష్టం తో పాటు ప్రాణ నష్టం కూడా జరిగే అవకాశం ఉందని అధికారులు చొరవ చూపి ఆ మహావృక్షాన్ని తొలగించడానికి కృషి చేయాలని ప్రజలు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు దగ్గరలో వైన్ షాప్ కూడా ఉండడంతో ప్రజలు ఈ ప్రాంతంలో ఎక్కువగా తిరుగుతూ ఉంటారు చుట్టుపక్కల నివాసం కూడా ఉండడంతో



అనునిత్యం భయాందోళనలతో గడుపుతున్నారు అనేకసార్లు సంబంధిత అధికారులకు తెలియజేసిన ఫలితం లేకపోవడంతో ప్రజాస్వామ్య దేశములో మనము ఉన్నామా అధికారులు ఉండేది ప్రజా సమస్యలు పరిష్కార కోసమే కదా ఎందుకు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు అని తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా ఎండిపోయి ఉన్న భారీ వృక్షాన్ని తొలగించి భవిష్యత్తులో జరగబోయే ప్రమాదాన్ని నివారించడంలో అధికారులు ప్రయత్నం చేయాలని ప్రమాదం జరిగితే కానీ చర్యలు ఉండవ అని వారు తెలియజేశారు రోడ్ల భవనాల శాఖ పైన తీవ్ర స్థాయిలో విమర్శలు వస్తున్నాయి అనుంపల్లి దగ్గర కూడా స్పీడ్ బ్రేకర్లు వేసి మార్కింగ్ పూర్తిగా వదిలేయడం వలన సరిహద్దు ప్రాంతం నుంచి వస్తున్నా వాహనాలు అక్కడ స్పీడ్ బ్రేకర్ ఉంది అని తెలియక అనేకసార్లు ప్రమాదంలో జరిగిన విషయం విధితమే అయినప్పటికీ కూడా అధికారులు స్పందించకపోవడందారుణంఇలాంటిసంఘటనలలో ప్రాణ నష్టం జరిగితే గాని అధికారులు స్పందించరా అంటూ తీవ్రస్థాయిలో ప్రజలు విమర్శిస్తున్నారు

# ఒకటో తారీకు 100% పింఛన్లు పంపిణీ చేయాలని

## ఎండిఓ వసంతరావు నాయక్ అధికారులకు తెలియజేశారు

జనసముద్రం న్యూస్ (దొనకొండ ప్రతినిధి) మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో సచివాలయ సిబ్బందికి మండల అభివృద్ధి అధికారి వసంతరావు నాయక్ ఆధ్వర్యంలో బుధవారం సమావేశం జరిగినది.

**ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ**

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సచివాలయ ఉద్యోగులచే పెన్షన్ల పంపిణీ కార్యక్రమం 1వ తేదీ ఉదయం నుండి సాయంత్రం 6 గంటలకు 100% పూర్తి చేయాలని మండల అభివృద్ధి అధికారి వసంతరావు నాయక్ సిబ్బందిని ఆదేశించారు. మండలంలోని 14 సచివాలయంలో 18 పంచాయతీలలో రాష్ట్ర ప్రభుత్వ అధికారుల ఆదేశించినదిశా నిర్దేశాల ను అనుసరించి ఉదయం 6గంటలకి పెన్షన్లపంపిణీకార్యక్రమంప్రారంభించాల ని ఆదేశించారు. మండలంలో పెన్షన్ల సొమ్ము 2443,800 బ్యాంకుల ద్వారా సిబ్బందికి చెందినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది





# బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు

- ప్రజలకు అసౌకర్యం కలిగిస్తే సహించేది లేదు...
- -రాత్రి వేళలో రోడ్లపై హల్చల్ చేస్తే చర్యలు తప్పవు...
- డయల్ 100 ద్వారా సమాచారం ఇవ్వండి..
- మునగాల ఎస్ఐ ప్రవీణ్ కుమార్..

మునగాల ప్రతినిధి జన సముద్రం న్యూస్

బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ప్రవీణ్ కుమార్ అన్నారు . బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించిన వారిపై నిఘా ఉంటుంది . రాత్రి వేళలో రోడ్లపై హల్చల్ చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎవరైనా బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే డయల్ 100 ద్వారా సమాచారం ఇవ్వాలని మండల ప్రజలు ఎస్ఐ కోరారు....



# మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి కి కోర్టు లో మరోసారి చుక్కెదురు



**జనసముద్రంన్యూస్, జులై 31, పల్నాడు జిల్లా, మాచర్ల.**

మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి కి మరోసారి కోర్టు లో చుక్కెదురైంది. ఆయన బెయిల్ పిటిషన్ ను గుంటూరు లోని జిల్లా కోర్టు నిరాకరించింది. పాల్వాయి గేట్ లో టీడీపీ ఏజెంట్ పై దాడి, కారంపూడి సీఐ పై దాడి కేసుల్లో ఆయన నెల్లూరు జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు.

# ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పోస్టర్ ఆవిష్కరణ




బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా,జనసముద్రం న్యూస్, (జూలై 31): ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా చైల్డ్ రైట్స్ అండ్ యు సంస్థ వారు రూపొందించిన పోస్టర్ ను మండల సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మధుబాబు ఆవిష్కరించారు.

**ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...**

పెద్దలు బాలబాలికలు ఎవరికైనా ఏదైనా అనుకోని అవాంతరాలు ఏర్పడినప్పుడు తక్షణ సహాయం కోసం పోలీస్ హెల్ప్ లైన్ నంబర్ 100 కి కానీ, చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 నెంబర్ కానీ, 112 నంబర్ కి కానీ కాల్ చేయాలని సూచించారు. మానవులను అక్రమంగా రవాణా చేయడం, మానవుల అవయవాలతో వ్యాపారం చేయడం, పిల్లలతో బలవంతంగా చాకిరీ చేయించడం, పిల్లల చేత బలవంతంగా నేర ప్రవృత్తి పనులు చేయించడం ఇవన్నీ కూడా ఈ అక్రమ రవాణా కిందకే వస్తాయని అన్నారు.

ఈ మానవుల అక్రమ రవాణా గురించి గ్రామాలలో ప్రజలకు, పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎఫర్ట్ సంస్థ వారిని ఈ సందర్భంగా ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏయస్ఐ సువర్ణ బాబు, స్టేషన్ సిబ్బంది ఆనంద్, బాలస్వామి, సాయి, రాణి మరియు ఎఫర్ట్ సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉద్యమకారులపై రాళ్ళు రువ్విన వ్యక్తి కౌశిక్ రెడ్డి




జనసముద్రం న్యూస్,జులై 31,

కరీంనగర్ ప్రతినిధి//జమ్మికుంట

మానుకోటలో ఉద్యమ కారులపై రాళ్ళు రువ్విన వ్యక్తి ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అని ఇల్లందకుంట దేవస్థానం మాజీ చైర్మన్ దేశిని కోటి అన్నారు. జమ్మికుంట లో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు సైతం లెక్క చేయకుండా పోరాడిన వ్యక్తి మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. పదవులను సైతం లెక్క చేయకుండా రాష్ట్ర సాధన ధ్యేయంగా పని చేసిన వ్యక్తి అని కొనియాడారు. కళ్ళల్లో పెప్పర్ స్ప్రే కొట్టిన కూడా ఏ మాత్రం వెనుకడుగు వేయలేదన్నారు. అలాంటి వ్యక్తిత్వం ఉన్న మంత్రిపై నిరాధారమైన ఆరోపణలు చేస్తే ప్రజలే తగిన బుద్ధి చెప్పే రోజు వస్తుందన్నారు. మంత్రిపై లేని పోని విమర్శలు చేసి మీడియాలో హైలెట్ కావాలని కౌశిక్ రెడ్డి చూస్తున్నాడన్నారు. దళిత మహిళ మంత్రి అని చూడకుండా నిండు అసెంబ్లీలో ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం బాధాకరం అన్నారు. ఇలాంటి వ్యక్తులను అసెంబ్లీ నుండి బహిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో మహిళ గవర్నర్ అని కూడా చూడకుండా చెప్పరాని పదజాలంతో దూషించాడని గుర్తు చేశారు. ఒక ఎమ్మెల్యే లాగా హుందాగా వ్యవహరించకుండా వీధి రౌడిలామాట్లాడటంచూసిప్రజలుఅసహ్యించుకుంటున్నార ని, అయిన అతడి వ్యవహార శైలిలో మాత్రం మార్పు రావడం లేదన్నారు.

# వెంకటరాజు పల్లి మళ్లీ శెట్టి నరేంద్ర భౌతికాయాన్ని పార్థ దేహాన్ని నివాళులర్పించిన ముక్క సాయి వికాస్ రెడ్డి



చిట్వేలి జనసముద్రం జులై 31 అన్నమయ్య జిల్లా చిట్వేలు మండలం వెంకటరాజు పల్లి గ్రామ వాస్తవ్యులైన మళ్ళీశెట్టి మాధవయ్య గారి కుమారుడు మళ్లీశెట్టి నరేంద్ర గారు ప్రమాదశాత్తు యాక్సిడెంట్ అయ్యి మరణించగా నివాళులర్పించిన పార్థవదేహానికి పూలమాలవేసి వారికి ముక్క సాయి వికాస్ రెడ్డి వారి కుటుంబాన్ని ఈ కార్యక్రమంలో రైల్వే కోడూరు మాజీ సర్పంచ్ మల్లీ శెట్టి మురళి గౌడ్, మల్లె శెట్టి రాకుల్,ఎర్ర జాను గారి చలపతి,సర్పంచ్ గుత్తి నరసింహ,మాదాసు నరసింహ,బత్తిన వేణుగోపాల్ రెడ్డి,యానాది రాజు,పోలసాని కిరణ్ కుమార్,అరవ నాని, తదితరులు పాల్గొన్నారు

# కబడ్డీ అసోసియేషన్ ఎన్నికలు, పోటీల నిర్వహణ పై కసరత్తు

- తుంబూరు దయాకర్ రెడ్డి, మేకల మల్లిబాబు యాదవ్ అధ్యక్షతన సమావేశం
- ఆగస్టు 20లోపు ఎన్నికల నిర్వహణ పూర్తి చేయాలని తీర్మానం



కామేపల్లి జనసముద్రంజులై 31 :

కబడ్డీ అసోసియేషన్ ఎన్నికలు, పోటీల నిర్వహణ పై ఖమ్మం జిల్లా కబడ్డీ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశము బుధవారం నిర్వహించింది. మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి మరియు డిసిపి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ అధ్యక్షతన జరిగిన

ఈ సమావేశంలో మండల కబడ్డీ అసోసియేషన్ ఎన్నికలు ఆగస్టు నెల 20వ తేదీ లోపు నిర్వహించాలని తీర్మానించారు. అదేవిధంగా త్వరలోనే మండల, నియోజకవర్గ, జిల్లాస్థాయి కబడ్డీ పోటీల నిర్వహించాలని అందుకు అనుగుణంగా ఇప్పటి నుంచే నిర్వహణ ఏర్పాట్ల పై దృష్టి సారించాలని నిర్ణయించారు. అలాగే రాష్ట్రస్థాయి మహిళల కబడ్డీ పోటీలు కూడా ఖమ్మం వేదికగా నిర్వహించాలని తీర్మానించారు. అసోసియేషన్ బలోపేతం అవ్వడం ద్వారా కబడ్డీ క్రీడను మరింత వెలుగులోకి తీసుకుని రావొచ్చని సభ్యులు నిర్ణయించారు. ఈ సమావేశంలో ఖమ్మం జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కటికల కృష్ణ ఫర్ బాబు, సామినేని హరిప్రసాద్ , మోతారపు సుధాకర్ , పిచ్చయ్య , మేకల మల్లిబాబు, నాగార్జున రెడ్డి , అయితం రాజు డాక్టర్ సుధాకర్ , ప్రసాద్ రావు, వెల్లంకి స్వామి, మోదుగు మోహన్ రావు, సిహెచ్. సుధాకర్ , వి. సత్యనారాయణ , కె. లాలయ్య మల్లేష్ , చిలకా రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ బోధనతోనే ఉపాధ్యాయులకు గుర్తింపు



కామేపల్లి జనసముద్రం జులై 31:

ఉత్తమ బోధనతోనే ఉపాధ్యాయులకు గుర్తింపు వస్తుందని ఎంఈఓ వెంకటేశ్వరరావు అన్నారు. జెడ్ పి హెచ్ ముచ్చర్ల & జాస్తి పల్లి ఎస్ కాంప్లెక్స్ పరిధిలో ఇటీవల ముచ్చర్ల జాస్తిపల్లిఉన్నత పాఠశాలలో సుదీర్ఘకాలం పనిచేసి బదిలీపై వేరే పాఠశాలకు వెళ్ళిన సైన్స్ ఉపాధ్యాయులు పెసర ప్రభాకర్ రెడ్డి సార్ కి, (సార్ మన పాఠశాలకు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తెచ్చారు) రాష్ట్ర స్థాయిలో పాఠ్య పుస్తక రచనలో, రాష్ట్ర స్థాయిలో రిసోర్స్ పర్సన్ గా వీడియోలు చేసి, వీడియో ప్రెసెంటర్ గా మరియు రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులు గా రెండు సార్లు ఎంపికై హైదరాబాద్ రవీంద్రభారతిలో ఉపముఖ్యమంత్రి గారిచే సన్మానం పొందారు.

ముచ్చర్ల పాఠశాల లో పనిచేసిన కాలంలో జాతీయస్థాయిలో 5 నేషనల్ సెమినార్ లలో, 6 రాష్ట్ర స్థాయిలోసెమినార్ లలో పాల్గొన్నరు

scoute మాస్టర్ గా పనిచేసిన రఘుకుమార్ సార్ కి ,రికార్డ్ అసిస్టెంట్ గా చేసిన రంజాన్ సార్ కి

బుదవారం నాడువీడ్కోలు సన్మానం జరిగింది. ముచ్చర్ల జాస్తిపల్లిఉన్నత పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు ముచ్చర్ల జాస్తిపల్లిఉన్నత పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థుల సంఘం పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్ గారు, ఉపాధ్యాయులు కామేశ్వర రావు, కృష్ణ, శ్రీనివాస్, శర్మ, స్వర్ణలత, గంగ, పార్వతి, రాజకుమారి, వెంకట్ రెడ్డి, కబీర్ దాస్, గౌస్, లాల్ సింగ్, హరి లాల్ పద్మ తదితరులు పాల్గొని ఉపాధ్యాయులను శాలవాలు పూలమాలలతో సన్మానించి జ్ఞాపికలను అందజేశారు.

# ఓఎస్ సేవలు అధికారులకు గర్వకారణం



జనసముద్రం న్యూస్, కోయ్యలగూడెం మండల

రిపోర్టర్, ఈ.మనోహర్ , జూలై 31,

ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం రోటరీ ఫంక్షన్ హాల్ లో దుర్గాప్రసాద్, విజయలక్ష్మి దంపతులను సత్కరిస్తున్న అధికారులు ప్రజాప్రతినిధులు.

కొయ్యలగూడెం పంచాయతీ రాజ్ శాఖలో ఆఫీస్ సబార్డినేట్ (ఓఎస్)గా సేవలు అందించిన బలగంశెట్టి దుర్గాప్రసాద్ తమ డిపార్ట్మెంట్ కి గర్వకారణంగా నిలిచారు అని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కే శ్రీనివాస్ పేర్కొన్నారు. దుర్గాప్రసాద్ ఉద్యోగ విరమణ అభినందన కార్యక్రమం రేపల్లెవాడ ఫంక్షన్ హాల్లో బుధవారం డిఈ నీలం సీతయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీనివాస్ హాజరయ్యారు హాజరయ్యారు. ఇరవై సంవత్సరాల పాటు సుదీర్ఘంగా కొయ్యలగూడెం మండలంలో విధులు నిర్వహించి ఎందరో అధికారుల మన్ననలు పొందారు అని, యువకులైన ఉద్యోగులకు దుర్గాప్రసాద్ స్ఫూర్తిదాయకంగా నిలిచారని అన్నారు. నీతిగా నిజాయితీగా వ్యవహరిస్తూ ఉద్యోగుల మరియు ప్రజా ప్రతినిధుల మన్ననలు పొందారు అని సర్పంచ్ ముప్పిడి విజయ కుమారి పేర్కొన్నారు.

ఈ సందర్భంగా రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు దంపతులను గజమాలతో ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. ఎస్కే వలి, కరోతు నారాయణరావు, తదితరులు పాల్గొన్నారు.

# యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి :డిండి సీఐ సురేష్




జనసముద్రం జూలై 31: డిండి: మాదకద్రవ్యాల రహిత లక్ష్యంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశానుసారం నల్లగొండ జిల్లా డిండి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ మిషన్ పరివర్తన్ కార్యక్రమం సందర్భంగా బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.

ఈ సమావేశాన్ని ఉద్దేశించి సీఐ సురేష్ విలేకరులతో మాట్లాడుతూ యువతే మన దేశ భవిత లక్ష్యంగా విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు.గంజాయి మత్తులో యువత పడకుండా, జీవిత లక్ష్యాల వైపు అడుగులు వేయాలని సూచించారు.ప్రస్తుత పరిస్థితులలో గంజాయి నిర్మూలన కొరకు టెస్ట్ కిట్ ప్రతి పోలీస్ స్టేషన్లో అందుబాటులో ఉంటుందని తెలిపారు.మండలంలో గంజాయి రవాణా,సేవిస్తున్న,అమ్ముతున్న వివరాలను టోల్ ఫ్రీ 8712670266 నెంబర్ ను సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్సై రాజు,పోలీస్ సిబ్బంది రవీందర్ రెడ్డి,శ్రీను, హుస్సేన్,కాశి,గణేష్, సైదమ్మ,పాల్గొన్నారు.

# పదవి విరమణ పొందిన మొండికుంటవాసి సదానందం

- ఐటీసీ లో 42 సంవత్సరాలుగా సేవలందించిన వ్యక్తి.
- మొండికుంట గ్రామనీ కి చెందిన జంగిలి సదానందం.




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

అశ్వాపురం జనసముద్రం న్యూస్ జూలై 31

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం మొండికుంట గ్రామానికి చెందిన జంగలి సదానందం ఎన్నో సంవత్సరాలుగా ఐటీసీలో ఉద్యోగం చేస్తూ చిన్న పెద్ద అనే భేదం లేకుండా అందరితో కలిసిపోయి కష్టాన్ని ఇష్టంగా ఎదుర్కొని దశ దశలుగా ఎదుగుతూ విశిష్ట సేవలు అందించిన, ఎన్ని ఇబ్బందులు వచ్చినా తనే నా ఇబ్బంది అనుకొని అన్ని ఇబ్బందుల్ని ఎదుర్కొని సహాయం చేస్తూ వచ్చిన ఇతనికి బుధవారం రోజున సారపాక లోని ఐటిసి ఉద్యోగుల ఆధ్వర్యంలో పదవి విరమణ కార్యక్రమం చేపట్టి ఘన సన్మానం చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఐటిసి ఉద్యోగస్తులు మరియు కుటుంబ సభ్యులు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. ఇతను సేవలకి కొనియాడి ఉన్నాము. అతని సన్మానం కి విచ్చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపిన కుటుంబ సభ్యులు.

# మండల విద్యాశాఖాధికారి కార్యాలయం



జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల

రిపోర్టర్, ఈ.మనోహర్, జూలై 31,

ఏలూరు జిల్లాలోని కొయ్యలగూడెం మండలంలోని ఉన్న ప్రైవేటు పాఠశాలలు మినహా మిగిలిన అన్ని యాజమాన్యాల పరిధిలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత మరియుఉన్నతపాఠశాలలకు“పాఠశాలయాజమాన్యకమిటీ –School Management Committee’ ఎన్నిక కొరకు ప్రభుత్వం షెడ్యూలు మరియు విధి విధానాలు విడుదల చేసి ఉన్నది. సమాచారము నిమిత్తము మరియు తమ ద్వారా విస్తృత ప్రచారం నిమిత్తం ఎల్వక్ట్రానిక్ అండ్ ప్రింట్ మీడియా సోదరులకు తెలియజేయడమైనది.

జె. సురేష్ బాబు సి.హెచ్. వెంకటేశ్వరరావు MEO KOYYALAGUDEM

# జన్నారం పొనకల్ మేజర్ గ్రామపంచాయతీ ఆర్ అండ్ బి పరిసరాలలో సులభ్ కాంప్లెక్స్ (మరుగుదొడ్లు) లను నిర్మించాలి.



ఖానాపూర్ నియోజకవర్గం

(జనసముద్రం న్యూస్) జూలై 31

జన్నారం మండలం నిత్యం ప్రజానీకంతో వివిధ అవసరాలకి స్త్రీలు పురుషులు, విద్యార్థిని విద్యార్థులు మరెందరో వివిధ పనుల నిమిత్తం స్కూల్ కాలేజీ వ్యాపారం ప్రత్యేకంగా మంగళవారం కూరగాయల సంతకి 10000 మంది స్త్రీ మూర్తులు వినియోగదారులు వ్యాపారుల దగ్గర కూరగాయలు కొంటూ గంటల తరబడి మార్కెట్లో వారి కుటుంబానికి సరిపడా నిత్యవసర సరుకులు కూరగాయలు కొనే క్రమంలో మరుగుదొడ్లు లేక చాలా ఇబ్బంది పడుతున్నారు వెంటనే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజా ప్రతినిధులు ఖానాపూర్ నియోజకవర్గం ప్రజాప్రతినిధులు స్థానిక మండల ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ మండల ఉన్నతాధికారులు జిల్లా ఉన్నత అధికారులు స్పందించి ప్రత్యేకమైన బడ్జెట్ను ఏర్పాటు జిల్లా కలెక్టర్ గార్లు చొరవ తీసుకొని శ్రీమూర్తులకు సౌకర్యాలు మంగళవారపు సంతలో ఏర్పాటు చేయవలసిందిగా మనవి స్థానిక ఎంపీడీవో గారు జన్నారం పొనకల్ గ్రామ పంచాయతీ సెక్రెటరీ గారు స్పందించి ఉన్నత అధికారి గారికి తెలియపరచి సౌకర్యాలనుపట్టణీకరణపరిస్థితిలో ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందని స్థానిక ప్రజానికం కోరనైనది సిపిఐ మండల నాయకులు స్థానిక ప్రజల మనవి,

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram